సంపుటం 11 సంచిక 210 రిజిస్టర్ పాత నెం 45 స్థాపితం 1925

గోలకొండపత్రిక

24-6-59 హైదరాబాదు సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి ఎం. ఏ. 4 పేజీలు
మంగళవారం 7 నయాపైసలు

26వ తేదీన నగరంలో మున్సిపల్ సమ్మె

హైదరాబాద్, జూన్ 23

ఆరురూపాయలు కరవు భృతిగాను, ఆరురూపాయలు, నగరభృతిగాను తమకు ఇవ్వాలని డిమాండుచేస్తూ హైద్రాబాద్ మున్సిపల్ పనివారంతా 26వ తేదీన ఒకరోజు లాంఛనప్రాయ సమ్మె జరుపనున్నారు. మజ్దూర్ సంఘ నాయకత్వంలో గల మున్సిపల్ మజ్దూర్ సభవారు తలపెట్టిన యీ సమ్మెలో ఐ. ఎన్. టి. యు. సి. కి చెందిన ఆంధ్రప్రదేశ్ సహకార యూనియన్, ఎ. పి. టి. యు సి. కి చెందిన హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎంప్లాయీల యూనియన్, డ్రైయినేజి ఎంప్లాయీల యూనియన్ వారుకూడా చేర్తున్నారు. (ఎ. ఎన్. ఎస్)

గొప్ప వేలం

వ్యాపారముల కు స్థలావకాశం

ఉస్మాన్‌గంజ్‌లో నెం. 788 గల మడి తెండంతస్తుల బండ్లు. 855/- లు కిరాయరావలసి. స్థలాగము స్వాధీనము చేయబడును అట్టిదానిని తేదీ 4-7-1959 బహిరంగము ఉ॥ 10-0 గం॥ వేలం వేయబడును.

మినర్వా ప్రాపర్టీ ఆక్షనీర్స్
చత్తాబజార్, హైదరాబాద్.
ఫోన్. నెం. 4 60.

నెహ్రూతో చర్చలపిదప రేపు పనివారల సమ్మె విరమణావకాశం

47న్నర కోట్లమేరకు పది రాష్ట్ర ప్రభుత్వాలచే ఋణ సేకరణ

ఆంధ్రప్రదేశ్‌లో 8 కోట్లవరకు

నాల్గుంబాతిక శాతం వడ్డీపై 1970 జులై 15 నాటికి చెల్లింపు పద్ధతి

బొంబాయి, జూన్ 23

రు. 4750 లక్షల మేరకు బహిరంగ ఋణసేకరణకై పూనుకొని నేడు పది రాష్ట్రప్రభుత్వాలు తమ ఋణసేకరణ కార్యక్రమాన్ని ప్రకటించాయి. ఈ ఋణాలన్నీ కూడా నాలుగుంబాతిక శాతం వడ్డీమీద సేకరింపబడుతాయి. ఒక్క బొంబాయి ప్రభుత్వంతప్ప మిగిలిన రాష్ట్రప్రభుత్వాలు ప్రకటించిన ఋణాలన్నీ 1970 జులై నాటికి చెల్లింపబడుతాయి.

నేడు ఋణసేకరణను ప్రకటించిన రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 5 కోట్ల రూపాయలు ఋణం సేకరించ నిశ్చయించింది.

నేడు ప్రకటింపబడిన పది రాష్ట్రప్రభుత్వాల ఋణ సేకరణ కార్యక్రమము జులై 15 న ప్రారంభమై జులై 19 న ముగుస్తుంది. ఈలోగానే వీరాశాలు ఇవ్వాలి. సేకరింపదలుచుకున్న [illegible] ఋణపత్రాలు [illegible] వేయబడుతుంది. ప్రకటింపబడిన మొత్తం అన్న 10 శాతం అదనంగా అధనంగా సేకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వాలు కలిగి ఉన్నాయి.

బొంబాయి ప్రభుత్వ ఋణం 1971 జులై 15 నాటికి చెల్లింపబడుతుంది. మిగిలిన రాష్ట్రాల ఋణాలన్నీ 1970 జులై నాటికే చెల్లింపబడుతాయి. అన్నింటికీ వడ్డీరేటు నాలుగుంబాతిక శాతమే.

జులై 15 నుండి లభించే వడ్డీకి ఆదాయం పన్ను వర్తించగలదని ప్రకటింపబడింది. నగదు రూపంలోగాని చెక్కుల రూపంలోగాని విరాళాలు సమర్పింపబడవచ్చును.

బొంబాయి, మధ్యప్రదేశ్, బొంబాయి, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వాలు మునుపు ప్రకటించి ఉన్న 8 శాతం 1958 ఋణాల మొత్తాలు, కేరళ ప్రభుత్వం ప్రకటించి ఉన్న 8 శాతపు 55-58 ఋణం మొత్తాలు యిప్పటి యీకొత్త ఋణాల భాగాలకు మార్చవచ్చును.

ఋణాలకు విరాళాల దరఖాస్తులు బెంగుళూరు, బొంబాయి, కలకత్తా, మద్రాసు, న్యూఢిల్లీలలోని రిజర్వ్ బ్యాంకాఫ్ ఇండియా ప్రజా ఋణ కార్యాలయాల్లో గాని స్టేట్ బ్యాంకాఫ్ ఇండియా, స్టేట్ బ్యాంకాఫ్ హైద్రాబాదు, బ్యాంకాఫ్ మైసూరుల అన్ని బ్రాంచీల్లోను, ప్రభుత్వ ట్రెజరీలు సబ్ ట్రెజరీల్లోను స్వీకరింపబడుతాయి.

ఋణాల వివరాలు

నేడు పది రాష్ట్రప్రభుత్వాలు ప్రకటించిన 1970 ఋణసేకరణ వివరాలు ఇందున్నాయి:

రాష్ట్రం	ఋణం	ఇష్యూరేటు
ఆంధ్రప్రదేశ్	5కోట్లు	రు. 99. 50
బొంబాయి	10కోట్లు (1970)	రు. 100
	(1971)	రు. 99 75
కేరళ	3 కోట్లు	రు. 99
మధ్యప్రదేశ్	2 కోట్లు	రు. 99
మద్రాసు	5 కోట్లు	రు 99 50
మైసూరు	5 కోట్లు	రు. 99 50
ఒరిస్సా	3 కోట్లు	రు. 99
రాజస్థాన్	2న్నరకోట్లు	రు. 99 50
యు. పి.	7 కోట్లు	రు. 99 50
ప. బెంగాల్	5 కోట్లు	రు 99. 50

పైనుంచి సిమెంటును పోసే హెలికాప్టర్ విమానం

వాషింగ్టన్, జూన్ 23

అనేక పనులకు ఉపయోగించే విమానం హెలికాప్టర్. ఇదొక కొత్త పనిని చేసింది. తడి సిమెంటును గోతులలో పోయడం, ఒక పర్వత శ్రేణి మీద ఎలక్ట్రిక్ తీగలు వేస్తున్నారు. స్తంభాలు పాతడానికి త్రవ్విన గోతులలో ఇది ఈ సిమెంటును పడవేసింది. మొదట ఆ గోతులు త్రవ్వేపనివారిని తీసుకువెళ్ళి అయాస్థలాలలో దిగబెట్టింది. తరువాత, తడి సిమెంటును తీసుకువెళ్ళి ఆయాగోతులపైన నిలిచి ఎగురుతూ వాటిలో గుమ్మరించింది ఈ వివరాలనన్నింటినీ విమాన పారిశ్రామికుల సంఘం పత్రిక "ప్లేన్స్" ప్రకటించింది.

భర్తను బావిలోకి త్రోసిన యువతి

రాజకోట, జూన్ 23

ఒక స్త్రీ మొన్న సౌరాష్ట్రలోని భేసన్ వద్ద తనభర్తను బావిలోకి త్రోసివేసింది.

భర్త తనకంటె పొట్టిగా, వయస్సులో చిన్నవాడుగా ఉండటం ఆమెకు యిష్టంలేదట.

విసవండర్‌లో మరో యువకుడు తనభార్య విచారంగా ఉన్నందున ఆత్మహత్య చేసుకొన్నట్లు మరోవార్త తెలియజేస్తున్నది. (టి. ఐ)

అధిక వర్షాలకు యిల్లు కూలి నల్గురి మృతి

అలోలా, జూన్ 23

ఇక్కడకు 30 మైళ్ళ దూరంలో గల అకోట్ గ్రామంలో నిన్న ఒక యిల్లు కూలిపోయి ఇద్దరు స్త్రీలు, ఇద్దరు పిల్లలు చనిపోయారు. ఇటికలక్రింద నుండి ఇద్దరిని సజీవంగా పైకి తీశారు. ఈ ప్రాంతంలో అధిక వర్షాలు పడిన ఫలితంగా ఈ సంఘటన జరిగింది.

కేరళలో ఉద్యోగుల జీతాల సవరింపులు

తిరువాన్కూర్ కొచ్చిను -మలబార్ ప్రాంతాల్లో గల తేడాల తొలగింపునకై 105లక్షల అదనపు వ్యయం

త్రివేండ్రం, జులై 23

కేరళ ప్రభుత్వం గెజిటెడ్, నాన్ గెజిటెడ్ ఉద్యోగులందరికీ ఉద్దేశించి పే కమిటీ సిఫార్సుల ప్రకారం జీతాలను సవరిస్తూ ఉత్తర్వుచేసింది. ఇందువల్ల 105 లక్షలు అదనంగా ఖర్చవుతుంది. ఇదికాక 37 లక్షల వ్యయం అంచనాతో నాన్ గెజిటెడ్ ఉద్యోగుల ప్రత్యేక కరవుభృతిని మరో ఐదు రూపాయలు పెంచింది కూడా.

ఈ విషయాన్ని యీ సాయంత్రం విలేఖరుల గోష్ఠిలో కేరళ ఆర్థిక మంత్రి శ్రీ సి. అచ్యుతమీనన్ ప్రకటిస్తూ ఇకవచ్చే ఐదేండ్లలో పరమాత్రం ప్రభుత్వోద్యోగుల జీతాల సవరింపులు తలపెట్టే అవకాశం లేదన్నారు- తిరువాన్కూర్- కొచ్చిన్ ప్రాంతంలోను, మలబార్ ప్రాంతంలోను ప్రభుత్వోద్యోగుల జీతాల్లోగల తేడాలను పూర్తిగా తొలగించి ఒకేతీరు జీతాలనేర్పాటు చేసేందుకే ముఖ్యంగా యిప్పటి జీతాల సవరింపు జరిగిందని ఆయన తెలిపారు-

కేరళ ప్రభుత్వం క్రింద దాదాపు 98 వేలమంది రు. 100కన్న తక్కువ జీతాలవారున్నారని శ్రీ మీనన్ తెలిపారు.

ప్రస్తుతపు పేరివిజన్‌లవల్ల ఎస్. జి. ఓల క్రింద 83 లక్షలు, గెజిటెడ్ ఉద్యోగులక్రింద 22 లక్షలు అదనంగా ఖర్చవుతుంది. ఇదికాక ఇంటిఅద్దెఅలవెన్సు, పార్టుటైం ఉద్యోగుల అలవెన్సు హెచ్చింపులకై మరో 37 లక్షలవుతుంది. ఇప్పటికే ఆదాయంలో 32.93 శాతం జీతాల క్రింద కేరళ ప్రభుత్వం వ్యయంచేస్తున్నదట.

ఈ కొత్తజీతాలు ఏప్రిల్ 1 నుండి అమల్లోకి తేలడినట్లు పరిగణింపబడుతుంది.

ఈ పేరివిజన్ ప్రకారం కేరళలో లోయర్ గ్రేడ్ ఉద్యోగికి మొత్తం 67 రూపాయిలు వస్తాయి. బేసిక్ రు. 30, డి.ఏ రు. 25, స్పెషల్ రు. 12. సెక్రెటేరియట్‌లోని అప్పర్ డివిజన్ గుమాస్తాలకు90-180 స్కేలుకుబదులు ఇప్పుడు 90-200 స్కేలు వర్తిస్తుంది. ఇతర శాఖల్లోని యు.డి.సి ల స్కేలు 80-150 నుండి 80-180 కి మార్చబడింది. లోయర్ డివిజన్ గుమాస్తాకై తేముసుపటి పలెనే సెక్రెటేరియటులో 50-125 స్కేలు, ఇతర శాఖల్లో 40-120 స్కేలు వర్తిస్తుంది. చీఫ్ ఇంజనీర్లు, హెల్తు సర్వీసు డైరెక్టరుకు మునుపటి 800-1000 స్కేలు పోయి 900-1200 స్కేలు వర్తిస్తుంది. (యు. పి. ఐ)

ట్రాఫిక్ ఐలెండ్లపై పార్కుల ఏర్పాటు

హైద్రాబాద్, జూన్ 23

చౌరస్తాలలోఉండే ట్రాఫిక్ ఐలెండ్లను అందంగా మనోహరంగా ఉంచేందుకుగాను ట్రాఫిక్ సలహా సంఘం ఒక పథకం ఆలోచించింది.

ఈట్రాఫిక్ ఐలెండ్లలో చిన్నచిన్న పార్కులుపేసి నిర్వహించడానికి ఎవరయినా ఉత్సాహంతోఉంటే వారికి ఆ ట్రాఫిక్ ఐలెండ్లు స్వాధీనం చేయబడుతాయి. అలాంటివారు హైద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌పల్లి సిటీ ఆఫీసరును కలవాలని కోరబడినది. (ఎ.ఎన్.ఎస్)

ఢిల్లీకి ఫెడరేషన్ ప్రతినిధివర్గం ప్రయాణం

రాజధానిలో నిర్ణయం తీసుకొనే వరకూ సమ్మె కొనసాగించడానికి తలంపు

బొంబాయి, జూన్ 23

గత సోమవారంనుండి దేశవ్యాప్తంగా సాగుతున్న రేవు పనివారలసమ్మె రేపు (జూన్ 24) విరమింపబడగలదని విశ్వసనీయంగా యీ రాత్రి తెలియవచ్చింది. ఈవేళ ఆలిండియా పోర్టు అండ్ డాక్ వర్కర్ల ఫెడరేషన్ కార్యవర్గం సమావేశమై నిర్ణయించిన ప్రకారం యీరాత్రికి రాత్రే 5 గురు ప్రతినిధులుగల ఫెడరేషన్ రాయబారవర్గం ప్రధాని నెహ్రూను కలువడానికి ఢిల్లీకి విమానంలో వెళ్ళింది. దీన్నిబట్టి ఫెడరేషన్ వర్గాల్లోకూడా సమ్మె విరమణకు ఆతురత ఉన్నట్లు వ్యక్తమౌతున్నదని అభిజ్ఞవర్గాలంటున్నాయి.

ఏమైనా రేపు సాయంత్రం ప్రధాని నెహ్రూనుకలిసి చర్చించేవరకూ కూడా సమ్మెను కొనసాగించడానికే ఫెడరేషన్ నేడు నిశ్చయించింది.

అదేకాక ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ మఖన్ ఛటర్జీకి నిన్న ప్రధాని నెహ్రూ మనాలినుండి పంపిన టెలిగ్రాం నేడు పత్రికలకు ప్రచురణార్థం విడుదల చేయబడింది. అందులో చూస్తే దేశం యీనాడు సాధించదలుస్తున్న మహోన్నత లక్ష్య సాధనలో కార్మికజన సహకారం ఎంతో అత్యవసరమనీ కాగా కార్మికప్రజల నిజమయిన డిమాండ్లను తీర్చేందుకు భారతప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగానే ఉంటుందనీ డాక్ వర్కర్లకు న్యాయం కలిగేట్లు చూస్తుందనీ ప్రధానినెహ్రూ వ్రాశారు. ప్రధాని నుండి వచ్చిన యీ జవాబు కూడా సమ్మెవిరమణవాతావరణానికి దోహదం కలిగించిందని అభిజ్ఞవర్గాల వారు తెలుపుతున్నారు

రేపు ఢిల్లీలో ఫెడరేషన్ ప్రతినిధి వర్గం ప్రధానినెహ్రూను కలిసినప్పుడు కూడా తిరిగి నెహ్రూ సమ్మె విరమణకై విజ్ఞప్తి చేయగలరని భావించబడుతున్నది.

తాము సత్వర పరిష్కారమునకై చాల ఆతురత పడుతున్నామని రాష్ట్ర పద్ధతులకు తాము సంసిద్ధమేనని యీ రాత్రి ఢిల్లీకి ప్రయాణమై వెళుతూ ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ జి. పాటిల్ అన్నారు. ఆయనతోపాటు మరోనల్గురు కార్యవర్గసభ్యులు కూడా ఢిల్లీ వెళ్ళారు. ప్రధానినెహ్రూ సలహా నుగమనించి సమ్మె విరమించేది లేదా కొనసాగించేదీతాము ఢిల్లీలోనే నిర్ణయిస్తామని శ్రీ కాళే యు. పి. ఐ విలేఖరితో మాట్లాడుతూఅన్నారు.

ఈ సాయింత్రం ఫెడరేషన్ కార్యవర్గ సమావేశం ముగిసిన వెంటనే రేవుతమకు ఇంటర్వ్యూ మంజూరు చేయాల్సిందిగా కోరుతూ నెహ్రూకు టెలిగ్రాం పంపించబడింది. నెహ్రూ ప్రజలమనిషి కనుక తమకు తప్పక ఇంటర్వ్యూఇస్తారనీ సమ్మెసమస్య రేపు ఢిల్లీలో పరిష్కారమౌతుందనీ ఆశిస్తున్నామనీకూడ శ్రీ కాళే అన్నారు.

కార్యవర్గసమావేశం మూడున్నర గంటలపాటు రహస్యంగా జరిగింది. కేంద్ర రవాణామంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్‌తో యీ సమస్యపై సంప్రదించి విసిగిపోయామనీ ఇక లాభం లేదని తాను ప్రధానిని కలియదలిచామని శ్రీ కాళే సమావేశం పిమ్మట విలేఖరులతో అన్నారు. శ్రీ పాటిల్ గత 16వ తేదీన సమ్మె ప్రారంభమైన నాటినుండి బొంబాయిలోనే ఉన్నారు. కనీసం ఒక్కరోక్కైనా అంగీకరించుమని శ్రీ పాటిల్‌ను ప్రాధేయపడినా లాభంలేక పోయిందని శ్రీ కాళే అన్నారు.

కైజర్‌బాగ్‌లో యీ సాయింత్రం జరిగిన వర్కర్ల సభలో ఫెడరేషన్ ప్రతినిధివర్గం నెహ్రూను కలవ

బోతున్నందున ప్రకటించబడింది వాన జోరున కురుస్తున్నా 20 వేలమంది రేవుపనివారు యీసభకు వచ్చారు

ఢిల్లీకివెళ్ళిన ఫెడరేషన్ రాయబారవర్గంలోఉన్నవారుఏరు: శ్రీ పాటిల్, డా॥ శాంతిపటేల్, మఖన్ ఛటర్జీ, ఆంథోనీ పిళ్ళై, ఎస్. ఆర్. కులకర్ణి, ఎం. కె. రాఘవన్, బి. ఎన్ దూబే

శ్రీ పాటిల్ అభిప్రాయం

సమ్మెను ఇంకా కొనసాగించాలనే ఫెడరేషన్ నిర్ణయించడం దురదృష్టకరమని కేంద్రరవాణామంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ ఈసాయంత్రమఅన్నారు

ప్రధాని నెహ్రూవిజ్ఞప్తిని వారు వినిఉంటే బాగుండేదంటూ శ్రీపాటిల్ రాయబారవర్గం ప్రధాని నెహ్రూను కలిసినా ఫర్వాలేదనీ కనీసం అప్పుడయినా వారు ప్రభుత్వ సంసిద్ధతను గూర్చి విశ్వసించగలిగితే చాలునని, జులై 17 న ఎలాగూ ఈ విషయమై యిరుపక్షాల సమావేశం యేర్పాటు చేయబడే ఉందని పేర్కొన్నారు.

కంబోడియాలో మన సంస్కృతి, ఆచారాలు

హైద్రాబాద్, జూన్ 23

ఇటీవల కంబోడియాలో పర్యటించిన కాంగ్రెసు నాయకుడు శ్రీ మాగంటి బాపినీడు నేడిక్కడమావిలేఖరితో ముచ్చటిస్తూ కంబోడియాలో మన మతసాంప్రదాయాలు, సంస్కృతి నిలిచి ఉన్నవన్నారు.

బౌద్ధమతం అక్కడబాగా వ్యాపించినదని ఆయనన్నారు. తన పర్యటనానుభవాలతో ఒక పుస్తకాన్ని త్వరలోనే ప్రచురించగలననిఆయనన్నారు.

తూర్పు పాకిస్తాన్‌లో మళ్ళీ మంత్రివర్గ పతనం

ఢాకా, జూన్ 23

దేశ విభజనానంతరం పాకిస్తాన్‌లోని 8వ మంత్రివర్గం నేడు పతనమైనది. అబు హుసేన్ సర్కార్ (కృషిక్ శ్రామిక పార్టీ) మంత్రివర్గంపై ప్రతిపాదించబడిన అవిశ్వాస తీర్మానంపై నేడు శాసనసభలో ఓటు గైకొనగా అనుకూలంగా 156 ఓట్లు, ప్రతికూలంగా 142ఓట్లు వచ్చినవి.

అతావుర్ రహమాన్‌ఖాన్ నాయకత్వంలోని అవామీలీగ్ మిశ్రమ మంత్రివర్గం గత బుధవారం నాడు పతనం చెందగా మొన్నటి శుక్రవారం నాడే అబుహుసేన్ సర్కార్ మంత్రివర్గం ప్రమాణస్వీకారం చేయడం పాఠకులకు విదితమే.

ఖాన్ మంత్రివర్గానికి బుధవారం నాటి ఓటింగ్‌లో అనుకూలంగా 126, వ్యతిరేకంగా 138 ఓట్లు వచ్చినవి. అప్పుడు తటస్థంగా ఉన్న 28 మంది సభ్యులు గల అవామీ నేషనల్ పార్టీ నేడు సర్కార్ మంత్రివర్గానికి వ్యతిరేకంగా ఓటుచేసింది.

అవిశ్వాసతీర్మానం సభలో అడ్మిట్ అయిన 10రోజులలోగా దానిపైచర్చ జరగరాదనీ, బడ్జెటు సమావేశంలో అట్టి చర్చ జరగరాదనీ సర్కార్ మంత్రివరం అసెంబ్లీ నియమాలకు ఒక సవరణను సూచించింది. కాని నిన్నటి గజిట్ ప్రకటన దానిని త్రోసివేసింది.

మంత్రివరం ప్రమాణ స్వీకారము చేసిన శుక్రవారం నాడే శ్రీ ముజిబుల్ రహమాన్ (అవామీలీగ్) సర్కార్ మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించాడు.

సభ అవిశ్వాస తీర్మానాన్ని ఆమోదిస్తే తాను రాజీనామా యివ్వగలనని చర్చను సమీక్షిస్తూ అబుహుసేన్ సర్కార్ అన్నారు.

పాకిస్థానుకు స్వతంత్ర విదేశాంగ విధానం, సత్వర జనరల్ ఎన్నికలు ప్రాంతీయ స్వయంపోషకత్వం పశ్చిమ పాకిస్థానులో ఒక యూనిటు రద్దు మున్నగునంశాలపై నేషనల్ అవామీ లీగ్ ఒక కార్యక్రమాన్ని రూపొందించి సర్కార్ మంత్రివర్గాన్నే కూలద్రోయాలని నిర్ణయించింది.

7లక్షలమేరకుహైదరాబాద్ పాలిటెక్నిక్‌రాఫిల్ నిధి

రాష్ట్ర ప్రభుత్వానుమతి; మొదటి బహుమతిగా 20 వేలు

హైద్రాబాద్, జూన్ 23

హైద్రాబాద్ పాలిటెక్నిక్ నిర్వహణకు అవసరమయ్యే ధనం సేకరణకై 7 లక్షల మేరకు రాఫిల్ ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కేంద్రముతో సంప్రదించి అనుమతించింది.

హైద్రాబాదు పాలిటెక్నిక్‌కు కొంత రాష్ట్ర సహాయం కొంత కేంద్ర సహాయం కూడా ఉంది.

రాఫిల్ టికెట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాత్రమే అమ్మాలనీ ప్రభుత్వోద్యోగు లెవ్వరూ యీ టికెట్ల అమ్మకానికి పూనుకోరాదని రాష్ట్ర ప్రభుత్వం నిబంధించింది. ఈ నిబంధనలను హైద్రాబాద్ పాలిటెక్నిక్ ట్రస్టీల బోర్డు ఆమోదించింది.

60 వేల రూపాయలు బహుమతులుగా పంచడానికి నిర్ణయింపబడింది. మొదటి బహుమతి 20 వేలు అని తేల్చారు. టికెట్ల అమ్మకానికి ఆరు నెలల గడువు తీసుకుంటారు. డిసెంబరు 1959 ఫిబ్రవరి మొదటివారంలో ఆలిండియాఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్ మైదానంలో జరుగుతుంది.

శ్రీ గోపాలరెడ్డి ప్రసంగం

కేంద్ర రెవెన్యూ మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి ఆంధ్ర ప్రాచ్య కళాశాలను విస్తరిస్తూ, ఇట్టి పాఠశాలలు ఆంధ్రలోనే కాక హైదరాబాదులోగూడ ఇది నెలకొల్పబడుట సంతోషదాయకమనీ దీనికి ఉజ్జ్వలభవిష్యత్తుకలదనీ అన్నారు. జమ్ములోను, ఉడిపిలోను మరి యితర స్థలములలోను తాను వెళ్ళినపుడు సంస్కృత బోధనకై అచ్చటజరుగుచున్న కృషిని తెలుసుకుంటూ వచ్చాననీ మన జాతీయ జీవనమూలం సంస్కృతమేనని తాను భావిస్తున్నాననీ అన్నారు. సంస్కృత భాషద్వారా అఖిలభారత దేశ సమైక్యత స్ఫురింపగలదని శ్రీ గోపాలరెడ్డి పేర్కొన్నారు. గొప్ప పండితులు యీనాడు చాల మృగ్యమవుతున్నారు. కులాసా చదువులు, పరీక్షలకోసం చదువులు ప్రబలుతున్న యీరోజులో గట్టి పునాదులపై విజ్ఞాన గంభీరులైన పండితులను తయారు చేయడానికి ఇటువంటి కళాశాలఅవశ్యకత నాయన ఉగ్గడించారు.

శ్రీ యుతులు ఆంధ్రపితామహ మాడపాటి హనుమంతరావు, రాష్ట్ర సంగీత నాటక అకాడమీఅధ్యక్షుడు శ్రీ ఆర్. వి. రామకృష్ణరాజు, కవ్వగంటులక్ష్మణశాస్త్రి సందేశాలిచ్చారు. కళాశాల అభివృద్ధిని కోరుతూ డా॥ రాధాకృష్ణన్, ఎం. అనంతశయనమయ్యంగార్, శ్రీ పిడరల రంగారెడ్డి, శ్రీ టి. వీరభద్రుడు పంపిన సందేశాలు చదువబడ్డాయి.

కవిత్వాన్ని ఒక ఉద్యమంగా నడిపి కవితాభినివేశంతో పలువురు కవుల్ని తయారుచేయడానికి దోహదపడిన ఆంధ్ర (పూర్వతెలంగాణా) రచయితల సంఘం ఇప్పుడు తన దృక్పథాన్ని నడకను మార్చి పండితుల్ని తయారు చేయడానికి పూనుకొంటున్న యీ కృషి విశేషత్వము, ప్రజలు, అభిమానులందరి చేయూతనూ అర్థిస్తూ సంఘ కార్యదర్శి డా॥ రామరాజు కృతజ్ఞత లర్పించారు.

ఆంధ్ర ప్రాచ్య కళాశాలకు ప్రిన్సిపాల్ శ్రీమాన్ చలంచర్ల రంగాచార్యులు, కార్యదర్శిగా శ్రీ కేతవరపు రామకోటి శాస్త్రి వ్యవహరిస్తారు. (మా వి.)

హైదరాబాద్‌లో గీర్వాణ విశ్వవిద్యాలయ కృషి

ఆంధ్ర ప్రాచ్యకళాశాల ప్రారంభోత్సవంలో విద్యామంత్రి శ్రీ పట్టాభిరామారావు ఆశాభావం

హైద్రాబాద్, జూన్ 23

"హిందీభాషకు, సంస్కృతభాషకు హైద్రాబాద్ పదవైన భూమి. ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని కేంద్రం తీసుకొని హిందీ విశ్వవిద్యాలయంగా మారుస్తామన్నప్పుడు రాష్ట్రప్రభుత్వం రాష్ట్రానికి మూడు విశ్వవిద్యాలయాలవసరమనీ శాతవాహనులే వేరే హిందీ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయవలసిందనీ కేంద్రాన్ని కోరింది. కాని కేంద్రం మళ్ళీ ఆవిషయం ఎత్తలేదు. పోనీ ఒక సంస్కృత విశ్వవిద్యాలయాన్నయినా కేంద్రం యిక్కడ స్థాపించితే మంచిది. ఆంధ్రరచయితలసంఘం ఆధ్వర్యాన ప్రారంభించబడుతున్న ఆంధ్రప్రాచ్యకళాశాల క్రమేపిసంస్కృత విశ్వవిద్యాలయంగా రూపొందగలదని ఆశిస్తున్నాను" అని నేడు రాష్ట్ర విద్యామంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు అన్నారు. సంస్కృత భాషాప్రాశస్త్యసంప్రాధాన్యాన్ని ఆయన విస్తారిస్తూ విద్యావైశాల్యమే కాకుండా విద్యాగభీరతను కూడా సంతరించుకోగల విద్యార్థులను ఇటువంటి కళాశాలలు సృష్టి చేయాలని ఆయన అన్నారు.

ఈ కళాశాలకు ఒక్క రాష్ట్ర ప్రభుత్వ సహాయమేకాక కేంద్ర సహాయం కూడా ఎంతో అవసరమని శ్రీ పట్టాభిరామారావు అన్నారు. సంస్కృత భాషను తుణ్ణంగా ప్రాచీన పద్ధతులలో నేర్చి పండితులుగా తయారవడానికి బ్రాహ్మీ ముహూర్తం చాలసమంజసమయినదనీ అందువలన ఈ కళాశాలను సాయంకాలాలందు కాక ప్రాభాతవేళలలో నడుపడం మంచిదనీ విద్యామంత్రి సూచించారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయం నిర్వహించుచున్న ఎన్సైన్సు, టిఓ, యల్. బి. ఓ. ఎల్. తెలుగుపరీక్షలకు వచ్చెడు విద్యార్థులకు శిక్షణ కొనసాగుటకు, ఆంధ్ర రచయితల సంఘము చే ఏర్పాటుచేయబడిన ఆంధ్ర ప్రాచ్య కళాశాల ప్రారంభోత్సవము నేటి సాయంకాలము నల్లగుంటలోని స్వామి వివేకానంద ఎడ్యుకేషనల్ సొసైటి మిడిల్ స్కూలులో జరిగింది సభకు విద్యాశాఖామంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు అధ్యక్షత వహించారు. కేంద్ర రెవెన్యూ మరియుపారవ్యయాలమంత్రి డాక్టరు బెజవాడ గోపాలరెడ్డి ప్రారంభోత్సవం జరిపారు. శ్రీ గరికపాటి లక్ష్మీకాంత శాస్త్రి ప్రార్థనతో సభ ఆరంభమైంది శ్రీ ఖండవల్లి లక్ష్మీరంజనం స్వాగతోపన్యాసము తరువాత శ్రీ చలమర్ల రంగాచార్యులు, కళాశాల ఆశయములను వివరించారు. ఈ కళాశాలను నడుపుటకై వాగ్దానము చేయబడిన విరాళముల పేర్కొని, గౌరవ అధ్యాపకులుగా పనిచేయుటకు శ్రీయుతులు, డాక్టరు వెంకటావధాని కప్పగంతుల లక్ష్మణశాస్త్రి ఖండవల్లి లక్ష్మీరంజనం, కేతవరపు రామకోటి శాస్త్రి, మున్నగువారు ఒప్పుకొని నందుకు ఆయన వందనములర్పించారు.

కొచ్చిన్‌కు ఉత్తరంగా 8మైళ్ళ కోస్తాతీరంలో భూమికోత

వర్షాలు, తుఫానులవల్ల సముద్రం విజృంభణ

ఎర్నాకులం, జూన్ 23

కొచ్చిన్ రేవుకు ఉత్తరాన నరక్కాల్ నుండి పల్లిపురం వరకుగల 9 మైళ్ళ పొడవు కోస్తాలోనుసముద్రం నేలను కోసివేసినట్లు తెలియవచ్చింది ఈవారంలో శీతగాలిగా వర్షాలు కురిసి తుఫానుగాలులు వీచి సముద్రంపొంగి భూమిని కోసివేసింది. ఇలాంటిసంఘటన గత 22 సంవత్సరాల్లో ఎన్నడూ జరుగలేదట.

ఈ 9 మైళ్ళకోస్తాలో కనీసంమూడు చోట్లలో నైనా భూమికోత విపరీతంగా ఉంది. రెస్తవారి గుడిసెలు వందవరకూ వేలసంఖ్యలో కొబ్బరిచెట్లూ కూలిపోయాయి.

కె. పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ కె. ఏ. దామోదర్ మీనన్ తుఫాను బాధిత ప్రాంతాల్లో పర్యటిస్తున్నారు. నరక్కల్ కాంగ్రెసు కమిటీ సహాయకార్యక్రమాలు చేపట్టినట్టు తెలియవచ్చింది.

తిరుచునాపల్లి, శ్రీరంగంలలో యీవేళ మధ్యాహ్నం 2 గంటలనుండి తుఫానుగాలి వీచి చెట్లు, గుడిసెలు కూలిపోవడమే కాక రాకపోకలకు ఆటంకాలు కలిగినట్లు వార్త చేరింది.

కార్పొరేషన్ త్రవ్విన గుంటలో కారుబోల్తా

సికింద్రాబాద్, జూన్ 23

కామర్స్-ఇండస్ట్రీస్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ జి.ఎల్. సంఘి మరిముగ్గురుగల ఒకకారు గత రాత్రి 11 గంటలకు జీరాప్రాంతంలో రోడ్డుపక్కనగల 8 అడుగుల లోతు గుంటలోపడిపోయి ప్రమాదానికి గురి అయిన సంఘటనలో కారులోనివారు అదృష్టవశాత్తు కొద్దిపాటి గాయాలతో తప్పుకోగలిగారు.

సికింద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ వారు జీరాప్రాంతంలో ఒక పైపులైను వేస్తూ రోడ్డు తవ్వారు. అక్కడ రాత్రిళ్లు జాగ్రత్తలేమీ ఏర్పాటు పెట్టబడలేదు. శ్రీ సంఘి మోటారునడుపుతూ దారి సరిగా నేడుందనుకొని శకటాన్ని పోనిచ్చే సరికి కారు గుంటలో పడింది. కారు ఇంకా గుంట నుండి తీయబడలేదు. దాన్ని క్రేన్‌తో పైకి లాగాల్సిఉంది.

అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనము

ముకరంజాహిరోడ్, హైదరాబాద్-(ద)

ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో గల గడ్డి ప్రదేశమును 1958 జూలై 2 వ తేది బుధవారం సా॥ 5-30 గం ఎగ్జిబిషన్ ఆఫీసు, ముకరంజాహి రోడ్, హైదరాబాద్-(ద) నందు వేలం వేయబడును.

వేలంకు సంబంధించిన పాటదారులు వేలం నిబంధనలను ఎగ్జిబిషన్ కార్యాలయము నుండి పొందవచ్చును.

అత్యున్నతమైన
డ్రైక్లీనింగ్, డార్నింగ్ మరియు డైయింగ్
పైషన్స్
ఎలక్ట్రిక్ డ్రైక్లీనర్స్

భారత దేశంలో సాంకేతిక విద్యాభివృద్ధి

అమెరికాతో పది ఒప్పందాలు

న్యూఢిల్లీ, జూన్ 23

భారతదేశంలోని సాంకేతికవిద్యాభివృద్ధికి దోహదంచేసే పది ఒప్పందాలపై భారత, అమెరికా ప్రభుత్వాల ప్రతినిధులు సంతకాలు చేశారు. ఈ ఒప్పందాల క్రింద అమెరికా ప్రభుత్వం భారతదేశానికి 16,81, 744 డాలర్లు సహాయంగా ఇస్తుంది. అందులో 11,50,200 డాలర్ల మొత్తం భారత దేశంలో సాంకేతిక విద్యా సంస్థలకు మంజూరు చేయబడింది.

1958 వ ఆర్థిక సంవత్సరపు అమెరికా ప్రభుత్వ ఎస్టేటులో భారత దేశానికి సాంకేతిక సహాయం చేసే నిమిత్తం కేటాయించబడిన 63 లక్షల డాలర్ల మొత్తంలోనుంచి యీసొమ్ము మంజూరు చేయబడింది.

ఈ ఒప్పందాలపై భారతప్రభుత్వం తరపున ఆర్థికమంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ ఎస్. ఎ. సేన్ గుప్తా, అమెరికా ప్రభుత్వం తరపున భారత దేశంలోని అమెరికా సాంకేతిక సహాయ సంస్థ డైరెక్టరు, మిస్టర్ హోవర్డు బి. హూస్టన్‌లు సంతకాలు చేశారు.

ఈ ఒప్పందాల నిబంధనల మేరకు క్రింద పేర్కొన్న విద్యా సంస్థలలో 26 గురు అమెరికాదేశపు ఇంజనీరింగు ప్రొఫెసర్లు మూడేళ్ళపాటు పని చేస్తారు.

భారత సాంకేతిక విద్యాసంస్థ ఖర్గపూర్, బెంగాలు ఇంజినీరింగు కళాశాల హౌరా, రూర్కీ విశ్వవిద్యాలయము,రూర్కీ, మద్రాసుఇంజినీరింగు కళాశాల మద్రాసు, పూనా ఇంజినీరింగు కళాశాల పూనా.

ఈ ఒప్పందంక్రింద 20మంది కళాశాల ఇంజినీర్లకు అమెరికాలో శిక్షణ సౌకర్యాలు కల్పించబడతాయి.

ఈ ఒప్పందాల క్రింద పేర్కొన్న విధంగా సొమ్ము మంజూరు చేయబడుతుంది.

మత్స్య పరిశ్రమాభివృద్ధి విస్తరణ 65,870 డాలర్లు, భవననిర్మాణ సాధన సామగ్రి 2,500 డాలర్లు, తిండి [illegible] నిలవ 25,409 డాలర్లు, వ్యవసాయ సమాచార సేవల శిక్షణ [illegible] డాలర్లు, వంటా లక్షాభివృద్ధి 81,349 డాలర్లు, జాతీయవృత్తి విద్యా కేంద్రానికి సహాయం 90,000డాలర్లు, ఉత్తరప్రదేశ్ వ్యవసాయ విజ్ఞాన విశ్వవిద్యాలయం 1,47,500 డాలర్లు, భారతవిమానయానం 2,884 డాలర్లు, [illegible] భూగర్భ పరిశోధన శాఖ 1,98,000 డాలర్లు.

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ

కార్యవర్గ సమావేశం వివరాలు

హైద్రాబాద్, జూన్ 23

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ ఎగ్జిక్యూటివ్ బోర్డు సమావేశం గత శనివారం అకాడమీ ఆఫీసులో జరిగినది. అకాడమీ అధ్యక్షులు డాక్టర్ బి. గోపాలరెడ్డి ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

సమావేశానికి హాజరయినవారు:- విశ్వనాథ సత్యనారాయణ, వాడ్ల వెంకటేశ్వరరావు, అబ్బూరి రామకృష్ణారావు, నాయని సుబ్బారావు, పి. భావరాయణరెడ్డి, ఎమ్. ఎ. అబ్బాసి, ఎన్. నరోత్తమరెడ్డి, దేవులపల్లి రామానుజరావు (కార్యదర్శి) డాక్టరు బి. హెచ్. కృష్ణమూర్తి, డాక్టర్ డి. వేంకటావధాని.

ప్రత్యేకాహ్వానంపై ఢిల్లీ సాహిత్య అకాడమీ కార్యదర్శి కృష్ణ కృపాలినీ హాజరయినారు ఈ సమావేశానికి.

గడచిన తొమ్మిది నెలలలోగా అకాడమీ చేసినపనిని వివరించే నివేదికను కార్యదర్శి చదివి వినిపించారు. ఈసమావేశంలో అయిదుఉపసంఘాల కన్వీనర్లు గూడా తమ నివేదికల సమర్పించారు. 1959 జనవరి మొదటి తేదీవరకు ముద్రణకు ఇవ్వడానికి పాఠ్యగ్రంథాలు, సుడిగారముల ప్రాత ప్రతులు సిద్ధం కాగలవు. కృష్ణ కృపలానీ ఇంతవరకు స్థానిక అకాడమీ చేసిన పనిని ప్రశంసించారు.

తిరిగి ఎగ్జిక్యూటివ్ బోర్డు అక్టోబరులో సమావేశం కాగలదు. అకాడమీ వార్షికోత్సవం డిసెంబరులో జరుపుటకు నిర్ణయింపబడినది.

బయాస్, సట్లజ్ నీటివివాదం

సంప్రదింపులకు ప్రపంచ బ్యాంకు ప్రతినిధివర్గం రాక

కరాచి, జూన్ 29

బియస్, సట్లజ్ నదులనుండి తక్కువ నీరు వదలబడు చున్నదన్న పాకిస్తాన్ ఫిర్యాదును విచారించుటకు ముగ్గురు సభ్యులతో కూడుకొన్న ప్రపంచ బ్యాంకు ప్రతినిధివర్గం ఇక్కడికి వచ్చినది. ఈటిము పాకిస్తాన్ అధికారులతో కలుసుకరాచిలో ప్రాథమికాంశాపరుల జరిపి లాహోర్‌కు వస్తారు. అక్కడ ఇండియా పాకిస్తాన్ రిగేషన్ నిపుణులతో మాట్లాడుతారు.

విళంబి సం॥ ఆషాఢ శు॥ అష్టమి రా. 2-10 ఉ. గ. సా. 4-48 గా. వ. 12-41 మొ; 2-11 వరకు. (శాలివాహన శకము: 3-4-1880) 1959 జూన్ 24 మంగళవారము.

మార్పు-చట్టం

మన దేశములో అనేక బాధలున్నాయి. వీటికి గ్రామదానం పరిష్కార మార్గము. పెద్దయెత్తున పరివర్తనము జరిగినపుడు చిక్కులనేకం విడిపోగలవు. శాసనాలతో సమస్యలను పరిష్కరించే విశ్వాసం కొందరికున్నది. కాని ప్రజలు జాగరూకులై ఒక మార్గాన్ని అనుసరించబోయినపుడు దానికి శాసనము తోడ్పడుతుంది. భావ పరివర్తనము కలిగిన తర్వాత రాజ్యాంగం వలని సాయం ఉపకరిస్తుంది.

—వినోబా—

గోలకొండ పత్రిక
ఫోన్. నెం. 3280
1958 జూన్ 24
మంగళ వారము.

ఆంధ్ర ప్రదేశ్‌లో చిన్న పరిశ్రమలు

ఆంధ్రప్రదేశ్‌లో చిన్నపరిశ్రమలను ప్రోత్సహించి, వ్యాప్తి చేయుటకొరకు ప్రత్యేకముగా ఒక బోర్డును నెలకొల్పగలమని చిన్న పరిశ్రమలశాఖ మంత్రి శ్రీ భగవంతంరావుగారు ఒక ఉపన్యాసములో తెలిపియున్నారు. ఈ బోర్డులో అధికారులు మరియు అనధికారులు ఉండగలరని తెలియుచున్నది. ఇందులో ఆంధ్ర ప్రదేశ్‌లోని అన్ని ప్రాంతాలకు అర్హ ప్రాతినిధ్యము లభించగలదని ఆశించుచున్నాము. ఈ బోర్డు ఏర్పాటు త్వరలో జరుగగలదనియు, యీ బోర్డు కార్యక్రమము సత్వరముగా ప్రారంభము కాగలదనియు ఆశించుచున్నాము.

ఇప్పటివరకు ఆంధ్రప్రదేశ్‌లో తగినంత పారిశ్రామికాభివృద్ధి జరుగలేదు. ఇందుకొరకు నిర్ణయింపబడిన ప్రణాళికలవలన ఇప్పటివరకు తగిన ఉపయోగము కలిగినట్లు కానరాదు. ఆంధ్ర ప్రదేశ్‌లో భారీ పరిశ్రమలు మరియు చిన్న పరిశ్రమలు తగినంత వ్యాప్తి పొందలేదు. ఇందుకు కారణాలు తెలుసుకొని, అవసరమైన సంస్కరణలను ప్రవేశపెట్టుట మిక్కిలి ఆవశ్యకము. ఆంధ్ర ప్రదేశ్‌లో ఉపయోగించుకొనుటకు కావలసినంత ప్రకృతి సంపదకలదు. ఈ విషయమై ప్రభుత్వము మరియు ప్రైవేటు పెట్టుబడిదారులు ఇతోధిక శ్రద్ధ వహించుట మిక్కిలి అవసరము. రాష్ట్ర అభ్యుదయము కొరకు, నిరుద్యోగ నివారణకొరకు పారిశ్రామికాభివృద్ధి అత్యవసరమను సత్యమునుగూర్చి అభిప్రాయ భేదము యేమియునులేదు. కాని యీ అభిప్రాయము అమలు జరుగుటమాత్రములేదు.

చిన్న పరిశ్రమల శాఖ మంత్రి గారు తమ ప్రసంగములో తెలిపిన కొన్ని సంగతులు ప్రత్యేకముగా గమనించదగి యున్నవి. ఆంధ్ర ప్రదేశ్‌లో పారిశ్రామికాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వము తగినంత ప్రోత్సాహము యిచ్చుటలేదని మంత్రిగారు ఉద్ఘాటించినారు. ఇంతకు పూర్వముగూడ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ప్రతినిధులు కొందరు ఇటువంటి ఉద్ఘాటనలు గావించియున్నారు. వాస్తవికముగా ఆంధ్ర ప్రదేశ్‌లో పారిశ్రామికాభివృద్ధికి కేంద్ర సహకారము తగినంతగా లభించుటలేదని వెల్లడియగుచున్నది. ఈ విషయమై మరికొంత శ్రద్ధతీసికొనబడుట మిక్కిలి అవసరము. రాష్ట్ర అవసరాలనుగూర్చి కేంద్రమునకు నచ్చజెప్పి, కేంద్రము నుండి కావలసిన సహకారము పొందుటకు కృషి జరుగవలసియున్నది. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము పట్టుదలతో యీ కృషిని సాగించగలదనియు, కేంద్రము ఆంధ్ర ప్రదేశ్ అవసరాలను గమనించి, తగిన సహకారము యీయగలదనియు ఆశించుచున్నాము. ఆంధ్ర ప్రదేశ్ పార్లమెంటు సభ్యులు రాష్ట్ర పారిశ్రామికావసరాలను పరిశీలించి, కావలసిన సహకారము కేంద్రమునుండి పొందుటకై కృషిగావించినచో సత్ఫలితాలు కలుగగలవని చెప్పవచ్చును.

చిన్న పరిశ్రమలశాఖ మంత్రి గారు ప్రైవేటు పెట్టుబడిని గూర్చి ప్రస్తావించి, పారిశ్రామిక రంగమున దీని లోటును వెల్లడి చేసియున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అపారమైన ప్రకృతి సంపద యున్నప్పటికిని— పారిశ్రామికముగా దీనిని ఉపయోగించుకొనుటకు సంతృప్తికరమైన ప్రయత్నాలు జరుగలేదని మంత్రిగారు తెలిపినారు. ఈ సందర్భమున వారు కొన్ని దృష్టాంతాలనుకూడ పేర్కొనినారు. పరిశ్రమలశాఖ ముప్పది రెండు క్రొత్త ప్రణాళికలను చేపట్టినప్పటికిని ఇందులో ఆరు మాత్రమే నూతన కుటీరపరిశ్రమలని మంత్రిగారు తెలిపియున్నారు. కుటీర పరిశ్రమల అభివృద్ధికి రాష్ట్రములో తగిన అవకాశము కనుపించుటలేదని మంత్రిగారు అభిప్రాయపడినారు. మొత్తముమీద మన పారిశ్రామిక రంగము యొక్కపరిస్థితి ప్రస్తుతము ఆశాజనకముగాలేదు.ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక వ్యాప్తికి ప్రత్యేక శ్రద్ధతో కృషి జరుగవలసియున్నది.

పారిశ్రామిక సహకార సంఘాలను రిజిస్టర్ చేయుటలో కోఆపరేటివ్ రిజిస్ట్రార్ కార్యాలయమున జరుగుచున్న ఆలస్యమునుగూర్చి మంత్రిగారు ప్రస్తావించియున్నారు. సహకార శాఖ రిజిస్ట్రార్ కార్యాలయములో పనులు సంతృప్తికరముగా జరుగుటలేదను అసంతృప్తి తీవ్రముగా వ్యాపించి యున్నది. ఈ కార్యాలయము సమర్థతను అభివృద్ధిచేయుటకు తగిన ఏర్పాటులు గావించుట మిక్కిలి అవసరము. ఉత్తరానికి సకాలములో ప్రత్యుత్తరమైనను లభించుట మిక్కిలి కష్టముగానున్నది సహకారశాఖ నిర్మాణాత్మక దృక్పథముతో పనిచేయవలెను కాని అధికారము చెలాయించు దృక్పథముతో పనిచేయగూడదు. సహకారశాఖ ఉద్యోగుల దృక్పథములో మరియు విధానములో కాలానుగుణ్యమైన మార్పు రావలసియున్నది. ప్రస్తుత సహకార శాఖలో సహకారము యేమాత్రము కనుపించుటలేదని సహకార రంగమున పనిచేయువారు అభిప్రాయపడుచున్నారు. సహకారశాఖను సంస్కరించి సమర్థతను అభివృద్ధిచేయుటకు ప్రభుత్వము గట్టి చర్యలు తీసికొనవలెను.

పట్టణంలోని ప్రతిఇల్లూ ఉత్పత్తి కేంద్రం కావాలి

అప్పుడే నిరుద్యోగసమస్య తీరగలదని ప్రణాళికలమంత్రి అభిప్రాయం

హైద్రాబాద్, జూన్ 23

దేశంలోని నిరుద్యోగులలో అత్యధికులు హైద్రాబాద్‌లో వున్నారు ఈవిషయాన్ని ప్రణాళికలు, అభివృద్ధి శాఖలమంత్రి శ్రీ వి. బి. రాజుగారు యీనగరంలో చిన్నతరహా పరిశ్రమల సేవా సంస్థ ఆధ్వర్యాన నడుపబడుతున్న వ్యాపార నిర్వహణ తరగతులకు ప్రారంభోత్సవం జరిపిన సందర్భంగా వెల్లడిచేశారు.

చిన్నతరహా పరిశ్రమలవిభాగంలో యిట్లాంటి తరగతులు నడుపబడుట యిదే ప్రప్రథమం. ఈతరగతులలో యీతరహా పరిశ్రమల యజమానులు చాలామంది పాల్గొంటున్నారు. ఇవి నాలుగు మాసములపాటు జరుగుతవి.

రాజుగారు తమఉపన్యాసంలో యింకా యిట్లనన్నారు "ధనికవర్గం పారిశ్రామిక అభివృద్ధి కార్యక్రమాలపట్ల తగినంత ఉత్సాహవంతంగా ముందుకు రావటంలేదు. బహుశ నేటి ఆర్థిక పరిస్థితులే అందుకు కారణం అనుకుంటాను. గ్రామీణ ఆర్థికరంగాన్ని రూపొందించుటలో యింత వరకూ భూస్వాములు, జమీందార్లు ప్రముఖ పాత్రను స్వీకరిస్తూ వచ్చారు. ఇకముందుగూడ వారి ప్రోత్సాహంలోనే యీరంగం అభివృద్ధిచెందవలసి వుంది. ఈచిన్నతరహా పరిశ్రమల అభివృద్ధిగూడా ఆరంగమునకు చెందినదే.

"గ్రామీణులు దేశపురోభివృద్ధికి తగుసహాయం యీ రూపేణా చేస్తున్నారు గాని పట్టణములలోని ధనవంతులు తమవంతు కార్యభారాన్ని సక్రమంగా నిర్వర్తించుటలేదు. ఎక్కడో ఒకటి రెండుస్యాక్టరీలు స్థాపించినంత మాత్రాన పట్టణంలోని ధనిక వర్గం పైవేటురంగానికి తగిన అభివృద్ధి సమకూర్చుతున్నదని భావించలేము."

గ్రామీణ జీవితానికి పట్టణ జీవితానికి మధ్యపరైన పొంతన లేదని చెప్పుతూ రాజుగారు "గ్రామీణ పారిశ్రామికాలు ఉత్పత్తి కేంద్రాలు;పట్టణ పారిశ్రామికాలు వినిమయ కేంద్రాలు.ఈ ఉభయ కేంద్రాలమధ్య సామరస్య భావంపుంటేనే యావత్తు దేశఆర్థిక వ్యవస్థ పురోభివృద్ధిగాంచుతుంది. ఈ సామరస్యం మృగ్యమైతే వ్యక్తిజీవన వ్యవస్థ పెంపొందాలని మనం వింతగా ప్రబోధించినా అది అరణ్యరోదనయే అవుతుందని" హెచ్చరించారు.

భూసంస్కరణల విషయం ప్రస్తావిస్తూ యింతమాత్రానసోషలిస్టుపద్ధతి సమాజాన్ని సృష్టించలేమని స్పష్టం చేశారు. ఒక ప్రక్కన పారిశ్రామిక వేత్తల వ్యక్తిగత అభివృద్ధికి చక్కని అవకాశములను యిస్తూ, మిరొక ప్రక్కనభూస్వాములనుఅణిచివేస్తేఅది ఆర్థిక సమానత్వాన్ని ఎట్లా సాధించగలదని ప్రశ్నించారు. రాజుగారు. "నిజమైన సోషలిస్టు వ్యవస్థ నెలకొనవలెనంటే అన్నిరంగాలలోను ఒకేతరహాగా వ్యవహరించి ఆర్థిక సమానతను సృష్టించాలి. అప్పటికిగాని దేశ సాంఘిక జీవనంలో సోషలిస్టు వ్యవస్థా ప్రభావంఅనుభవనీయంగాదు."

పారిశ్రామిక వేత్తలు ఎంతసేపూ తమ స్వలాభాన్ని చూచుకుంటున్నారే గాని దేశ క్షేమాన్ని, తమ కార్మికుల క్షేమాన్ని గాని లక్ష్యం చేయుటలేదని తీవ్రంగా విమర్శించారు. కార్మికుల యోగక్షేమాలను, దేశభవిష్యత్తును దృష్టియందుంచుకొని ప్రవర్తించే పరిశ్రమలను తప్పక ప్రభుత్వం ఆదుకొనవలెనని గూడా వారి అభిప్రాయం. గ్రామీణ స్థాయిలో కార్మికుడే వ్యాపార నిర్వాహకుడు, యజమాని కావలె, అప్పటికిగాని గ్రామీణ తరహాలోనున్న నిరుద్యోగ సమస్య అదుపుకు తీసుకురాబడదు.భారీపరిశ్రమలు యీ సమస్యను పరిష్కరించగలవనుటలో ఎంతమాత్రమూ వాస్తవికత లేదు కాబట్టి పట్టణ ప్రాంతాలలో గూడా ప్రతిగృహము ఒక ఉత్పత్తి కేంద్రముగా పనిచేస్తేనేయీనిరుద్యోగ సమస్య అంతరించేది. ఇట్లాంటి కట్టుదిట్టములలో యీసమస్యను ఎదుర్కొనకపోతే అది ముందుముందు మరింత ప్రమాదకరంగా పరిణమించగలదని గూడా రాజుగారు అన్నారు.

అధికవర్షాలవల్ల రైల్వేలైన్లు తొలగిపోవుట

రాజ్‌కోట్, జూన్ 23

ఖంభాలియా సలయా కవాలున్ స్టేషన్‌లమధ్యగల రైల్వేలైన్లు అధిక వర్షాలవల్ల కొట్టుకొని పోయినవి. ఈ లైన్ల బాగుచేయడానికి రెండుమూడు రోజులు పట్టగలవు.

ప్రజాపార్టీ అభ్యర్థి శ్రీ వెంకట నారాయణే

డా॥ చలపతిరావు పరిశీలించుకోవచ్చునని సూచన

హైద్రాబాద్, జూన్ 23

జూన్ 26వ తేదీన శాసనసభా నియోజకవర్గంనుండి ఎగువసభకుజరిగే ఎన్నికలలో పోటీచేయడానికి ప్రజాపార్టీ అభ్యర్థిగా నిలబడిన రాజ్యసభ మాజీ సభ్యుడు శ్రీ పైడా వెంకట నారాయణ (కాకినాడ) గారినే తామంతా బలపరుస్తున్నామని నేడిక్కడికి వచ్చిన పార్టీ అధ్యక్షుడు శ్రీ బత్తిన రామకృష్ణారెడ్డి, ఎం. ఎల్. ఏ, పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. కె. వి. కృష్ణాచారి ఎం. ఎల్. ఏ. స్పష్టం చేశారు.

శ్రీ పైడా వెంకటనారాయణ మాత్రమేగాక ఆ పార్టీ కార్యదర్శి అయిన విజయవాడ మునిసిపాలిటీ మాజీ చైర్మన్ డా॥ టి. వి. ఎస్. చలపతిరావుకూడ వామిసేషన్లు వేసినందువలన ఏర్పడిన పరిస్థితిని స్పష్టంచేస్తూ వారలా అన్నారు.

తాను, పార్టీ సభ్యులయిన శ్రీయుతులు వాడపల్లి గోపాలకృష్ణ, కృష్ణాచారి, డా॥ ఎ. వి. నాగేశ్వరరావు, పప్పూరి రామాచార్యులు, ఏగూరు చిన్నప్ప, దివికొండయ్య చౌదరి,బొట్టా అప్పలస్వామి, దురిశేటి గోపాలరావు (వ) శ్రీ పైడా వెంకటనారాయణకే ఓటుచేయగలమని శ్రీ బత్తిన రామకృష్ణారెడ్డి అన్నారు.

డా॥ టి. వి. ఎస్. చలపతిరావు కొందరు స్వతంత్రులపై ఆధారపడుతున్నారనీ, బహుశా వారు పోటీనుండి విరమించుకోవచ్చుననీ ఆయన సూచించారు.

శ్రీ పుట్లా సుబ్బయ్య ఉపసంహరణ

ఎగువసభకు అసెంబ్లీనుండి జరిగే ఎన్నికలలో అభ్యర్థి

గుంటూరు, జూన్ 23

శ్రీ పుట్లా సుబ్బయ్య యిలా వ్రాస్తున్నారు:

"26-6-58 తేదీన ఆంధ్రప్రదేశ్ శాసనసభా నియోజక వర్గమునుండి కౌన్సిల్‌కు జరగనున్న ఎన్నికలో అభ్యర్థిగా నిర్ణయించవలసినదిగా కాంగ్రెసు సంఘమునకు దరఖాస్తు పంపుకొన్నాను. యీ లోగా నామినేషన్ పత్రము దాఖలుచేయదలచి శ్రీ గోవాడ పరంధామయ్య ఎం. ఎల్. ఏ గారిని నన్ను బలపరచమని కోరగా కాంగ్రెసునన్ను సెలెక్షన్ చేయనియెడల అభ్యర్థిత్వమును ఉపసంహరించుకొందునని వాగ్దానము చేయుమనిరి. అందుకు సమ్మతించి నామినేషన్ పత్రమును బలపర్చగా నేను నామినేషన్ దాఖలు చేసినాను. కాని యిప్పుడు నాకు కాంగ్రెసు టికెట్టు రాలేదు గాన శ్రీ గోవాడ పరంధామయ్యగారికి నేను చేసిన వాగ్దానానుసారము కాంగ్రెసు సంస్థపై నాకుగల అభిమానముచేత నా నామినేషన్ పత్రమును ఉపసంహరించుకొనుచున్నాను.

అందరు శాసనసభ్యులు కాంగ్రెసు అభ్యర్థులను బలపరచవలసినదిగా కోరుచున్నాను."

అకోలా వర్తకుల హర్తాళం

ఆక్ట్రాయి పన్నుకు నిరసనగా

అకోలా, జూన్ 23

జులై మొదటి తేదీనుండి ఆక్ట్రాయి పన్ను విధింపబడుచుండుటకు అసంతృప్తి సూచకంగా అకోలా వ్యాపారస్తులు ఒక రోజు హర్తాళాన్ని జరుపగలరు. జులై మొదటి తేదీన ఈ హర్తాళాన్ని జరుపుటకు విదర్భ ఛేంబర్ ఆఫ్ కామర్స్ నిర్ణయించినది.

ఆగ్రా జిల్లాలో ఘోరమైన దోపిడి

రూపా దొంగల ముఠాచే నలుగురి వధ: రు. లక్ష ఆస్తి అపహరణ

ఆగ్రా, జూన్ 23

ఇక్కడికి ఇరువది మైళ్ళదూరంలో గల ఖుతుబ్‌పూర్ లో గత శనివారం పగలుగజదొంగరూపా నలుగురినికాల్చి చంపి ముగ్గురిని గాయపరచి ఒక లక్ష విలువగల నగలను కొంత నగదునుఅపహరించాడు. గాయపడిన వారిలో ఒక స్త్రీగూడా కలదు.

రూపా దోపిడి దొంగలగుంపు కరన్‌చంద్ త్యాగిఅని అతని ఇంటిందు జరుగుతుండగా ఈ గ్రామంపై దాడిచేసినది. ఈ దిందుకు పెక్కు స్త్రీలు నగలు ఆభరణాలు పెట్టుకొని వచ్చారు. ఈ దొంగలఝట్టు తుపాకులు కాల్చి కొందరినిచంపి ఇరువురు స్త్రీలపైగల ఆభరణాలు దోచుకొని పోయినారు.

గ్రామస్తులు వీరిని ఎదిరించినారు. ఈ ఘర్షణలో నలుగురు గ్రామస్తులు నేల ఒరిగినారు. ఇంకొక ముగ్గురు గాయపడినారు. ఈ వార్త చేరగానే పోలీసులు ఆ గ్రామానికి పంపబడినారు. గడచిన ఆరు నెలల్లో ఆగ్రా జిల్లాలో జరిగిన దోపిడులలో ఇది పదకొండవది.

1956లో హంగరీ కలతలలో యుగోస్లేవియా పాత్ర

ఆరోపణలకు జవాబిస్తూ త్వరలోనే ముఖ్య ప్రకటన

బెల్‌గ్రేడ్, జూన్ 23

1956 హంగరీ కలతల విషయమై తన పాత్రను విమర్శిస్తూ హంగరీ ప్రభుత్వం చేసిన ఆరోపణల్ని గురించి పరిస్థితిని స్పష్టపరుస్తూ యుగోస్లేవియా ప్రభుత్వం ఈ వారంలోనే ఒక ముఖ్య ప్రకటన చేస్తుందని అనుకొంటున్నారు.

ఈ ప్రకటనలో ప్రస్తుతం తూర్పు కమ్యూనిస్టు దేశాలు యుగోస్లేవియాపై చేస్తున్న విష ప్రచారం ఖండించబడుతుందని అనుకొంటున్నారు.

ఆ ప్రకటన శుక్రవారంనాడు బ్రియోనినుండి విడుదలచేయబడుతుందని కొంటున్నారు.

ఆ ప్రకటన కేవలం హంగరీ ఆరోపణల్ని నిరాకరించడమేగాక యింకా ఎక్కువ అంశాల్ని పేర్కొంటుందని భావించబడుతున్నది.

సికింద్రాబాదుజిల్లా పద్మశాలి సంఘము

సికింద్రాబాద్, జూన్ 23

సికింద్రాబాద్ జిల్లా పద్మశాలి ద్వితీయ మహాసభ సంఘ అధ్యక్షులు శ్రీ ప్యావలి రామయ్యగారి అధ్యక్షతన 29-6-1958 ఆదివారము ఉ॥ గం. 8-30 లకు శ్రీ తాలాగుడి దేవాలయము రాణిగంజ్ సికింద్రాబాద్‌లో జరుగును. గౌరవనీయులైన శ్రీ డి. సంజీవయ్య పురపాలక మరియు కార్మిక మంత్రిగారు మహాసభను ప్రారంభించెదరు. గౌరవనీయులైన శ్రీ ఎ. భగవంతరావుగారు కుటీరపరిశ్రమలమంత్రి ఉపన్యసించెదరు. కార్యక్రమ వివరాలు:

సంఘ ఉపాధ్యక్షులైన సురకంటి నాగయ్యగారి కరకమలములచే స్వాగతోపన్యాసము శ్రీ అడ్లగట్ల నరసయ్య ఆహ్వానసంఘ అధ్యక్షులు ప్రారంభోపన్యాసకులు.

గౌ॥ డి. సంజీవయ్య పురపాలక మరియు కార్మిక మంత్రి.

ప్రధాన కార్యదర్శి నివేదిక శ్రీ జి. కే. రాజారాం ప్రధానకార్యదర్శి.

వందేళాలు: అధ్యక్షోపన్యాసము ఉపన్యాసకులు.

1. గౌ॥ ఏ. భగవంతరావు కుటీర పరిశ్రమల మంత్రి.
2. శ్రీ సచ్చిదానందస్వామి అధ్యక్షులు హైద్రాబాద్ యువకపద్మశాలి సంఘము.
3. శ్రీ చెన్నజ్ఞానోబ కార్యదర్శి సికింద్రాబాదు చేనేత సహకార సంఘము.

సంస్కృత కవి సమ్మేళనము

జులై మొదటి వారంలో జరిపే ఆలోచన

హైద్రాబాద్, జూన్ 23

సంస్కృత విద్యా సమితి జులై మొదటి వారంలో సంస్కృత కవి సమ్మేళనముల జరుపగలదు.

భారత రిపబ్లిక్ అధ్యక్షులు డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ ఈ సమ్మేళనముల ప్రారంభించవలసినదిగా కోరబడగలదు. ఇవి రెండు రోజులు జరుపబడుతవి.

తిండి కరువుకుతోడు మంచినీటి కరువు

ప్రభుత్వం దీన్నిగూర్చిగూడా ఆలోచించాలని డాక్టర్ లోహియా

హైద్రాబాద్, జూన్ 23

బిహార్‌లో ఇటీవల జరిగిన ఆకలి చావులయాదార్థ్యాన్ని పరిశీలించుటకు సోషలిస్టు నాయకుడు డాక్టర్ రామ్ మనోహర్ లోహియా ఆరాష్ట్రంలోని కొన్ని గ్రామాలకు వెళ్ళి చూచారు.

దీనిపై లోహియా తమ అభిప్రాయాల తెలుపుతూ, ప్రపంచంలో కెల్లా మనదేశంలోనే ఆహార కరువుతో పాటు మంచినీటి కరువుగూడా ఏర్పడినదని అన్నారు

ఈసంవత్సరం మంచినీటి కొరతవల్ల వేలాది ప్రజలు మరణించడం జరిగినది అందువల్ల మంచినీటి కరువు నివారణకు కూడా రెండవ ప్రణాళికలో తగు ప్రాధాన్యాన్ని ఇవ్వవలసి ఉన్నది. ప్రభుత్వ ప్రణాళికలు ఎక్కువగా పట్టణ ప్రజలకు లాభించేవిగా ఉన్నవి.

సమితి సోవియట్ భవనం ముందు ప్రదర్శనలు

హంగెరి మాజీ ప్రధాని ఉరితీతకు ఆక్షేపణ సూచకంగా

న్యూయార్క్, జూన్ 23

నిన్న సమితి కార్యాలయాలవద్దగల సోవియట్ ప్రతినిధివర్గ భవనం ముందు 350 హంగెరి శరణార్థులు ప్రదర్శన జరుపడంవల్ల నలుగురు పోలీసులు అరుగురు ఇతరులు గాయపడినారు.

వీరు హంగెరి పూర్వ ప్రధాని ఇమ్రినాగి తదితరుల ఉరితీతకు తమ ఆక్షేపణను ప్రదర్శించారు సోవియట్ భవనంపై రాళ్లు ఇటుకలు రువ్వారు.

ఆకాశంలోకి సూటిగా ఎగిరి తిరిగి సూటిగా దిగగల నూతన జెట్ విమానం

బఫెలో, జూన్ 23

అంతరిక్షంలోకి సూటిగా ఎగిరి, మరల సూటిగానే కిందకు దిగే జెట్ విమానాన్ని నిర్మించినట్లు ఒక అమెరికన్ విమాన నిర్మాణ సంస్థ ప్రకటించింది.

అమెరికా వైమానిక దళానికి సంబంధించిన పరిశోధన, అభివృద్ధి విభాగం ఉపయోగార్థం బెల్ ఎయిర్ క్రాఫ్టు కంపెనీ నిర్మించినదానికి బెల్ ఎక్స్-14 అని పేరు పెట్టారు. దాని నికొన్ని వారాలకు పూర్వం ఇక్కడకు సమీపములో ఉన్న నయాగరా ఫాల్స్‌విమానాశ్రయంలో పరీక్షించినట్లు, ఆ పరీక్ష విజయవంతమయినట్లు ఆ కంపెనీబుధవారంనాడు ప్రకటించింది.

ఆ విమానం పాటవపరీక్షలో 1,000 అడుగులు ఎత్తువరకూ ఎగిరిందనీ, గంటకు 160 మైళ్లు వేగంతో పయనించిందనీ బెల్ సంస్థ అధికారులు అన్నారు. ఎక్స్-14 విమానం ఒరగకుండా సమతలం (హారిజాంటల్)గానే ఎగురుతుందనీ, భూమిమీద ప్రత్యేక పరికరాల ఏర్పాట్లు ఏమీ అవసరంలేదనీ అన్నారు. దానిని సూటిగా ఆకాశంలోకి తీసుకుపోయి, ముందుకు నడపటానికి, రెండు జట్ ఇంజన్లు 3,500 పౌనులకు అధికమైన "థర్స్ట్"ను పంపిస్తాని.

ఈ డైరెక్టు (పోపిడిక్షన్)సూత్రంవల్ల ప్రస్తుతం భారీ జెట్ విమానాలకు అవసరమైన పొడుగుపాటి రన్‌వేలు అవసరం లేదని ఆ అధికారులుతెలియజేశారు.

నాసర్ - హామర్షెల్డు చర్చలు

మధ్యప్రాచ్య సమస్యలపై

కైరో, జూన్ 23

ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి డాగ్ హామర్షెల్డు ఆదివారం రాత్రి ప్రెసిడెంట్ నాసర్‌ను కలసి నాలుగు గంటలపాటు మధ్యప్రాచ్య సమస్యల్ని చర్చించారు.

ఈసమావేశానంతరం ఎట్టిప్రకటనా జారీచేయబడలేదు. నాసర్, హామర్షెల్డు ప్రస్తుత లెబనాన్ పరిస్థితినిగురించికూడ చర్చలు జరిపారు.

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టులయూనియన్

ఫతేమైదాన్‌వద్ద ఆఫీసు ఏర్పాటు

హైద్రాబాద్, జూన్ 23

నిజాం కళాశాలకు ఎదురుగా ఫతేమైదాన్ సమీపంలో పి. డబ్ల్యు. డి. బిల్డింగు నెం. 150 లో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ ఆఫీసు తెరువబడినది.

ఆంధ్రప్రదేశ ఎగువ శాసనసభ నిర్మాణము

సర్కార్ జిల్లాలో ముస్లింలకు ప్రాతినిధ్యమివ్వాలని విజ్ఞప్తి

విజయవాడ, జూన్ 28

సర్కారు జిల్లాలనుంచి ఎగువ శాసన సభకు కనీసం వక్క ముస్లిం సభ్యుణ్ణి అయినా గవర్నరుగారు నియమించాలని ఆంధ్ర కాంగ్రెస్ ముస్లిం ఆసోసియేషను అధ్యక్షుడు జనాబ్ యస్. యమ్ ఎ. ఖుద్దూస్ వ్రాస్తున్నారు. ఆయన యింకా యిలా పేర్కొన్నారు.

సర్కారు జిల్లాలోని ముస్లింలకు వారి జనాభాను బట్టి ఆంధ్ర ఎగువ శాసన సభలో కనీసము రెండు స్థానములు యివ్వవలసి యున్నది. ఈ జిల్లాలలోని ముస్లిములు శాసనసభలో తమకు కోరుచున్న ప్రాతినిధ్యము కేవలము మత దృష్టితో కాక— పెద్దమైనారిటీ జాతి యొక్క సంక్షేమ దృష్టితోనని మనవిచేస్తున్నాము.

గత జనరలు ఎన్నికలలో కాంగ్రెసు— కమ్యూనిస్టులమధ్య తీవ్ర పోటీ జరిగినప్పుడు ముస్లిములు నిస్వార్థతతో కాంగ్రెసు అభ్యర్థులకు ఓట్లు యిచ్చి కాంగ్రెసుకు విజయం చేకూర్చినారని కాంగ్రెసు విజయ

27-6-58 (శుక్రవారము) నుండి
గొప్ప విడుదల.

సిప్పి ఫిలిమ్స్

12,0'CLOCK

తా॥ గురుదత్, వహీదారెహిమాన్, శశికళ, రహమాన్, టగు టమ్, కాన్, మరియు జానివాకర్

లోక్ & మనోహర్
హైద్రాబాద్ సికింద్రాబాద్
శుక్ర, శని, ఆదివారము 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30 గం॥
శుక్ర, శని, ఆదివారములు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥
అశోక్‌లో సోమవారము నుండి గురువారము వరకు పా॥ 3-30 గం॥ ప్రత్యేక మ్యాటినీ.
(Trupix) విజయ విడుదల.

4 వ సంయుక్త వారము

నేడే చూడండి
శ్రీకృష్ణమాయ
(నారద సంవాదం)
కమల్ & అజంతా
సికింద్రాబాద్.
ప్లాజా టాకీస్ - వరంగల్.
థియేటర్.

నేటి రాత్రి
అన్నపూర్ణ వారి
'ఇలవేలుపు'
(తెలుగు)
తారాగణం:- నాగేశ్వరరావు, అంజలీదేవి, జమున, సూర్యకాంతం, రేలంగి, గుమ్మడి.
సాగర్ టాకీస్- హైద్రాబాద్.

నేటి రాత్రి నేటి రాత్రి
ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ వారి
* వీరప్రతాప్ *
తారాగణం: శివాజీగణేశన్- పద్మిని- కన్నాంబ- నంబియార్, తంగవేలు- రాగిణి- పెలన్.
రహత్ మహల్- ముషీరాబాద్.
మరియు. రాజరాజేశ్వరి- వరంగల్. రంజిత్- రాయ్‌చూర్.
Trupix నవయుగ రిలీజ్.

విజయవంతమైన 126 సంయుక్త రోజు
బి. ఏ. యస్. ప్రొడక్షన్స్
పెంపుడుకొడుకు
రీగల్ - ఖైరతాబాదు.
నేడు 2 ఆటలు: 6-15; 9-30 గం॥
(Cima) నవయుగ రిలీజ్.

నేటి రాత్రి నేటి రాత్రి
అమియా చక్రవర్తి సమర్పించు
* కట్‌పుత్లి *
తారాగణము:- వైజయంతిమాల, బాలరాజ్ సహాని, కమలాలక్ష్మణ్, జవహర్ కౌల్, షీలాకాశ్మీరి మరియు ఆగ.
ప్యాలెస్ & రాజేశ్వర్
హైద్రాబాద్. సికింద్రాబాద్.
నేడు, రేపు, ఎల్లుండి పా॥ 8-30 కు మ్యాటినీ.
కాంప్లిమెంటరీలు చెల్లవేరవు.
మరియు: శ్రీకాంత్ - గుల్బర్గా. పిక్చర్ ప్యాలెస్ - నిజామాబాద్.
(Trupix) రూపమ్ పిక్చర్స్ రిలీజ్.

రేడియో

హైద్రాబాద్

406.4 మీటర్లు (740 కిలోసై)

బుధవారం, జూన్ 25

ఉ॥ 6-50 మంగళవాద్య (భ), 7-00 తె-వా, 7-15 సి. మునిరత్నమ్మ (విజయవాడ నుండి రిలే). 7-45 క-వా, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 కర్ణాటక సంగీత పాఠము, 8-45 ఎల్. రాయన్న: క్లారినెట్. 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 నాటియా (భ), 12-50 మ-వా, 1-00 కన్నడమున కార్యక్రమము, 1-30 శాస్త్రీయ సంగీతం (భ), 1-50 తె-వా, 2-00 వాద్యసంగీతము(3), 2-10 ఉ-వా, 2-20 సుగమ్ సంగీత్ (భ), 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 ప్రభావతీ ప్రద్యుమ్నములోని శుకనాట్యము ప్రసంగము (మద్రాసునుండి రిలే), 7-40 విరామ సంగీతము, 7-45 ప్రకటింపబడును. 7-55 విరామ సంగీతము(ఎ.భ). 8-00 వార్తలు, 8-30 ఢిల్లీనుండి రిలే, 8-50 సుగమ్ సంగీత్ (భ), 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 తె. నటరాజన్, 10-00 హిందూస్థానీ గానసభ (బొంబాయినుండిరిలే), 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీటర్లు (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత (భ), 6-35 ప్రసార తరంగిణి, 6-40 భక్తిరంజని (ఎ-భ), 7-00 తె-వా, 7-15 సి. మునిరత్నమ్మ, 7-45 సంగీత శిక్షణ, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 1-00 శాస్త్రీయ వాద్యసంగీతము (భ), 1-30 సుగమ సంగీతము (ఎ-భ). 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 ప్రభావతీ ప్రద్యుమ్నములోని శుకనాట్యము ప్రసంగము(మద్రాసునుండి రిలే), 7-40 సినిమా సంగీతాలు (భ), 8-00 వాటిక (హైద్రాబాద్ నుండి రిలే), 8-30 ఢిల్లీ నుండి రిలే, 8-50 శాస్త్రీయ వాద్యసంగీతము (భ), 9-00 అం-వా, 9-15 సి. మునిరత్నమ్మ, 10-00 శిష్టులహ్మయ్యశాస్త్రి: వయొలిన్ (ఎ-భ), 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

కాన్సర్ వ్యాధిపై నూతన పరిశోధన

ఒక విషపు రసివల్ల ఒకరి నుంచి ఒకరికి అంటుకొంటుందని

హోనీ హార్బర్, జూన్ 23

ఒక విషపు రసివల్ల కాన్సర్ వ్యాధి ఒకరినుంచి ఒకరికి అంటుకొంటుందనే భావాన్ని ఇక్కడ డాక్టర్ సారా ఇ. స్టీవర్డు అనే ఆమె సమర్థించారు. ఆమె లెక్సింగ్టాలో (మేరీల్యాండ్) ఉన్న అమెరికా నేషనల్ కాన్సర్ ఇన్‌స్టిట్యూటులో పని చేస్తున్నది. ఆమె కెనడా కాన్సర్ పరిశోధకుల మండలి సమావేశంలో మాట్లాడుతూ కాన్సర్ రసిని తీసి ప్రయోగ పశువులలో 29 రకాల కాన్సర్‌ను పుట్టించగలిగానని చెప్పింది. ఆమె ఉపన్యాస ఫలితంగా రసివల్ల కాన్సర్ రావడానికి కారణమేమిటో శాస్త్రవేత్తలు పరిశోధనలు జరపగలరని భావిస్తున్నారు.

...—

నిజాం కళాశాల మాజీ ప్రిన్సిపాల్ మృతి

హైద్రాబాద్, జూన్ 23

నిజాం కళాశాల ప్రిన్సిపాల్‌గాను అరబిక్ ప్రొఫెసర్‌గాను పని చేసిన ఎల్ హాజ్ అల్లామా డాక్టర్ జాహిద్ అలి గతరాత్రి మరణించారు. మరణ సమయంవరకు వీరి వయస్సు 72 సంవత్సరాలు.

కేంద్ర నీటి పారుదల విద్యుత్తు మండలి

శ్రీ హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం ప్రారంభోపన్యాసం

శ్రీనగర్, జూన్ 23

దేశంలో ప్రాతివదిక పరిశోధనలను నిర్వహించడం ఎంతైనా అవశ్యకమని కేంద్ర నీటి పారుదల విద్యుత్తు మండలి 28 వ వార్షిక పరిశోధనా విషయక సమావేశాన్ని ప్రారంభిస్తూ, కేంద్ర నీటి పారుదల విద్యుత్తుశాఖ మంత్రి శ్రీ హఫీజ్ మహమ్మద్ ఇబ్రాహీం ఇక్కడ ఉద్ఘాటించారు.

మన జాతీయాభివృద్ధి కార్యక్రమంలో పరిశోధకులు ప్రముఖ పాత్ర వహించవలసి ఉన్నదంటూ ఆయన ఇలా చెప్పారు:— వైజ్ఞానిక పరిశోధనలు జరపడంవల్లనే ఉత్పత్తి పెంపొందించడం సాధ్యం అవుతుంది. ప్రతిభావంతులైన వ్యక్తులు వైజ్ఞానిక పరిశోధనకు పూనుకుని తమ జీవితాన్ని అందుకు అంకితం చెయ్యాలి. దేశంలో వివిధ పరిశోధనాలయాలలో జరుగుతున్న కృషి సంతృప్తికరంగానే ఉంది. అయితే, మన పరిశోధకులు వైజ్ఞానిక రంగంలో వధ ప్రదర్శకులు కావాలి, ప్రస్తుతం అందుకు కావలసిన ప్రతిభా సంపత్తి మనలో లోపించి ఉంది, ముందుముందు భారతీయులు కళలలోవలెనే వైజ్ఞానిక రంగంలో కూడా ప్రముఖ స్థానాన్ని అలంకరించగలరని గాఢంగా విశ్వసిస్తున్నాను.

కేంద్ర నీటి పారుదల విద్యుత్తు మండలి, నీటి పారుదల, విద్యుత్తుకు సంబంధించిన రంగాలలో వైజ్ఞానిక పరిశోధనకు సర్వ విధాలా దోహదం చేస్తుందని ఆయన హామీయిచ్చారు.

అగ్నిప్రమాద బాధితులకు రు. 5 వేల విరాళం

ఆంధ్రప్రదేశ్ గవర్నర్ చే

హైద్రాబాద్, జూన్ 23

పశ్చిమ గోదావరి జిల్లా కలక్టర్‌కు రు. 2 వేలు గుంటూరు కృష్ణా శ్రీకాకుళం జిల్లాల కలక్టర్లకు తలా ఒక వెయ్యిచొప్పున ఆ జిల్లాలలో అగ్నిప్రమాదంవల్ల నష్టపడినవారి సహాయార్థంగాను ఆంధ్రప్రదేశ్ గవర్నర్ విరాళాల పంపారు.

త్రివేండ్రమ్ రామకృష్ణ

మిషన్ అధిపతి స్వామి తపస్యానంద ఇవాళ్టి రాత్రి 8 వ తేదీ పొయారి త్రం 7 గంటలకు రోటరీ క్లబ్ సభ్యుల సమావేశంలో ప్రసంగిస్తారు

నడుస్తున్న చరిత్ర

గుళ్ళా బుచ్చయ్యగారి

వింకటేశం కమీషన్ ఏజంటు

టెలిఫోన్ నెం. 4941

హైద్రాబాదు, జూన్ 23

120- శేర్లు. వల్లా ఒక్కంటికి

పొడ్డుబియ్యం	49-8-0	54-0-0
వెంబర్లు కొ॥	56-8-0	59-8-0
పాంబర్లు కొ॥	65-0-0	69-0-0
మూకలు	84-0-0	89-0-0
వరంగల్ సాం॥ కొ॥	69-0-0	72-0-0
కందులు పెద్దవి		56-9-0
కందులు చిన్నవి	49-0-0	50-0-0
మినుములు	55-8-0	55-10-0
పెసలు	45-4-0	46-0-0
శెనగలు	36-0-0	42-0-0
పెసర్లు కొత్తవి	68-0-0	71-8-0
తెల్లకొన్నలు	38-0-0	42-8-0
రచ్చ కొన్నలు		39-0-0
మిరపకాయలు	175-0-0	200-0-0
పసుపు	59-4-0	59-8-0
వుల్లిగడ్డ కొ॥	17-0-0	22-8-0
చింతపండు కొ॥	50-0-0	61-8-0
చింతపండు పా॥	25-0-0	32-0-0
తెల్లనువ్వులు	100-0-0	110-0-0
తోధన్ శక్కర (సం॥18)		107-0-0
పెద్దకందిపప్పు	68-0-0	70-0-0
చిన్నకందిపప్పు	64-0-0	65-0-0
పెసరపప్పు	55-0-0	56-0-0
పెసరపప్పు	89-0-0	90-0-0
మినుపపప్పు		74-0-0
అంకపిండి		56-0-0
ఆముదాలు		68-8-0

12 శేర్ల మణుగు

ఆల్లం	5-8-0	6-0-0
తెల్లగడ్డ	5-8-0	9-0-0
పల్కు మూటె		16-2-0
ఆలుగడ్డలు		6-4-0

ఈ వరకారము యీరోజు అయిన రరలు వ్రాయించినాము. గిట్టిన వరకులు పంపవచ్చును. తెప్పించుకోవచ్చును.

వెండి, బంగారు ధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య దుకాణం.

సిద్దంబర్ బజారు, ఫోన్: 4890.

హైద్రాబాద్, జూన్ 23

బంగారం	107-4-0
ఆభరణపు	107-12-0
పవరము	70-8-0
వెండి. 100 తు.	181-8-0
వెండి తు॥ 1తు.	1-13-6

మహబూబునగరం జిల్లాలోని ప్రాచీన శిథిలాలు

శ్రీ పల్లెర్ల జానకిరామ శర్మ

మహబూబునగరమునకు పాలమూరు అను పేరుకలదు. ఈ పాలమూరు ఒక శతాబ్దముక్రింద లోకాయపల్లె సంస్థానమునకు ముఖ్య పట్టణముగా నుండెను. ఈ సంస్థానము అంతరించిన తర్వాత నిజాం ప్రభుత్వపాలన క్రింద జిల్లా అంతటికి కేంద్రస్థానమై మహబూబునగరము అను పేరుతో మార్చబడినది ఈ జిల్లా స్వరూపము మొదట ఆరు తాలూకాలుగా నుండెను. హైద్రాబాద్ పై పోలీసు చర్యానంతరము పది తాలూకాలుగా మారి ఆంధ్రప్రదేశ్ అవతరణానంతరము పన్నెండు తాలూకాలకు జిల్లా కేంద్రముగా ప్రస్తుతము వ్యవహరింపబడుచున్నది. ఈ జిల్లాలో ప్రాచీన చరిత్రకు సంబంధించిన పాధవస్తువులు చాలా కలవు. ప్రాచీన ఆలయములు శిలా శాసనములు, శిల్పములు, కోటలుగల గ్రామములు ఎన్నో కలవు. వీటిని పరిశోధించిన అజ్ఞాతములోనున్న చరిత్ర కొంతవరకు బయటికి రాగలదు. గతముపై సంవత్సరముల క్రిందట లక్ష్మణరాయి పరిశోధక మండలివారి ప్రతినిధులగు శేషాద్రి రమణ కవులు ఈ జిల్లాలో పర్యటించి కొన్ని శాసనముల ప్రకటించినారు. ప్రకటింపబడని శాసనములు చాలా గ్రామములలో భూగర్భములో దాగియున్నవి. కొన్ని గ్రామాలలోని ఆలయములను శిల్పములను చారిత్రిక పరిశోధకులు చూడవలసి యున్నది. అట్టి గ్రామముల యొక్క వివరములను చరిత్ర జిజ్ఞాసులదృక్పథమునకు తెచ్చుటకై దిగువ నుదాహరించుచున్నారు.

(1) గంగాపురము : గంగాపురము జడిచర్ల రైలుస్టేషన్‌నకు మూడుమైళ్ల దూరములో కల్వకుర్తి వెళ్ళరోడ్డు మార్గములో నున్నది. చరిత్ర పరిశోధకులకు ఇది ఒక బంగారు గడ్డ అని చెప్పవచ్చు ఇచ్చట చరిత్ర చాలా వరకు భూగర్భములో నున్నది. ఒకప్పుడు ఈగ్రామము పెద్ద పట్టణముగా మండి శైవ, వైష్ణవ, జైన, బౌద్ధ, శాక్తేయులకు కూడలిగా నున్నట్లు ఇక్కడి శిల్పములవల్ల ఆలయముల వల్ల చూపరులకు బోధపడుచున్నది ఇక్కడి శాసనములు కొన్ని ప్రకటించబడినవి కాని చాలా వరకు భూగర్భములో దాగియున్నవి. కొన్ని శాసనములు ఇంద్ర మోదలమన్య కలవు కొన్ని భూములకు పరిహారపు రాళ్ళుగా పాతబడినవి. కొందరు గ్రామ వైద్యులు ఖల్వపు రాళ్ళుగా శాసనపు రాళ్ళను వాడుకొన్నారు. ప్రాచీన ఆలయములు శిల్పములు గ్రామపరిసరప్రాంత భూములలో అక్కడక్కడ ప్రస్తుతము శిథిలావస్థలో కనబడుచున్నవి. ఈ పట్టణము దుందుభి నదియొడ్డున ఎనిమిది మైళ్ళవరకు ఉన్నది. ఆనాటి వీధులు ఈనాడు చిన్న చిన్న పల్లెలుగా మారినవి. ఈ పల్లెలలో శీర్ణ ఆలయములు శిల్పములు కలవు. గ్రామమధ్యలో చెన్న కేశవస్వామి ఆలయము కలదు. ఈ ఆలయము చాలా పెద్దది. ఆలయమునకు దక్షిణమున ఉప్పుగుడి అను ఆలయము కలదు. ఈ ఆలయ మధ్యభాగములోగల స్తంభములపై నాట్యభంగిమలతోనున్న స్త్రీ విగ్రహములు చెక్కబడినవి. కేశవస్వామి ఆలయములో విమర్శనా దృష్టితో చారిత్రికులు చూడవలసిన శిల్పములు చాలా కలవు. ఈ గ్రామమునకు తూర్పుదిశయందు ఆరమైలు దూరములో గోల్లకుర్తగుడి అను పేరుతో ఇటుకతో కట్టబడిన శైవగుడి కలదు. కొన్ని సంవత్సరముల క్రిందట ఈ గుళ్ళు ఏడు ఉండెనవియు వాటిని ప్రజలు పడగొట్టి తమ తమ అవసరాలకై వాడుకొన్నారని ఇక్కడి వృద్ధులు చెప్పుదురు. కొన్ని గుళ్ళయందు ద్రవ్యము దొరికినట్లు కూడా చెప్పుదురు. కోడువర్తి అను పల్లెలో శోభపాల బావిగలదు. ఇది ఇటుకలతో కట్టబడిన బోనేరు. ఈ ప్రాంతములో పరిశోధకుడు కనీసము ఒక మాసమువరకు స్థిరనివాస మేర్పరచుకొనిన యెడల అమూల్యమైన విషయములను గ్రహించగలడు.

(2) ఆమంచ : ఈగ్రామము గంగాపురమునకు తూర్పుదిశయందు దుందుభి నదియొడ్డున ఆరుమైళ్ళ దూరములో నున్నది. లోకాయపల్లె సంస్థానములో ఈ గ్రామము తాలూకా ముఖ్యపట్టణముగా నున్నట్లు ఇక్కడి వృద్ధులు చెప్పుదురు. ఆమంచ వరగదా అని ఈనాడు కూడా కొందరు వాడుకొనుట పరిపాటి ఈ గ్రామ పశ్చిమ దిశయందు పశ్చిమ శాలుక్యుడైన త్రిభువన దేవుని శాసనము కలదు. ఈ శాసన శిల ఒక పొనుమంతుని విగ్రహమునకు పీఠిగా ఉంచబడినది. ఊరికి తూర్పుదిశ యందు ఆరమైలు దూరములో ఒక పెద్ద రాతిగుండు గణపతి విగ్రహ రూపములో తొలువబడినది. ఈ ప్రాంతంలో ఆమంచ గణపతి చాలా ప్రసిద్ధి. ఇక్కడ శాసనములు బావుల రాతి కట్టడములోఉన్నవని కొందరు వృద్ధులు చెప్పుదురు. ఘనకొన్ని ఇండ్ల పునాదులలో కలశాలము నర్వాత మరుగుజ్జుల స్వామిగల మైసుల్తాన్‌నగర్ అనుపేరుతో పెద్ద పట్టణముగా మారినది. ప్రస్తుతము అయిదువందల గృహసంఖ్యగల గ్రామము ఇచ్చట అరణ్యశాఖలో లెక్కకెక్కిన శాసనములు అయిదారు వరకు కలవు. హనుమాంభావా తలగోట్ల మీదు. పనుగులమీదు అనుపేర్లతో నున్న కట్టడములు గ్రామపరిసర ప్రాంతములోనున్నవి తలగోట్ల మీదులో హిందువుల తలలు చాలా తెగినట్లు ఇక్కడివారు, విచిత్రవిచిత్రమైన కథలు చెప్పుదురు. ఊరివెలుపల కొంతదూరములో విష్ణుఆలయము దానికిపడమరగా శిథిలమైన శివాలయము ఒకటికలదు. దీనిలో తెల్లరాతిపై శాసనముకలదు. ఈ రాతిని చాలా పారుబు రోలుగావాడినందున అక్షరములు అరిగిపోయినవి కొన్నిమాత్రం అక్కడక్కడ కనబడుచున్నవి. గ్రామపరిసర ప్రాంతభూములను దున్నువారికి రోళ్లు, కుండలు చిన్నచిన్న గురుగులు లభించుచున్నట్లు ఇక్కడివారు చెప్పుచున్నారు.

(3) ఉమామహేశ్వరము : ఈ క్షేత్రము అచ్చంపేట తాలూకాలో అరణ్య ప్రాంతములో నున్నది. ఇది శ్రీశైలమునకు ఉత్తర ద్వారముగా పరిగణింపబడుచున్నది ఇచ్చట చాలా శాసనములు కలవు. కొన్ని ప్రకటింపబడినవి. ప్రకటించవలసిన శాసనములు చాలా కలవు. ఈ అరణ్య ప్రాంతభూములలో భూగర్భశాస్త్రజ్ఞులు పరిశోధించిన రాగిగనులు దొరకగలవని ఇక్కడివారు చెప్పుదురు.

(7) దుర్గములు : ఈ జిల్లాలోవాల్గు దుర్గములు చాలా ప్రసిద్ధి చెందినవి. కొయిల్‌కొండ, గణపురము, పానగల్లు, చంద్రగడము. ఇవి ఎత్తయిన పర్వతములపై కట్టబడిన కోటలు గణపుర దుర్గము, పానగల్ దుర్గములు పరిశోధించిన కాకతీయులనాటి చరిత్ర కొంత తెలియగలదు ఈ దుర్గములన్నిటిలో శాసనములు కలవు. ఈ దుర్గములే కాక శాసనములు, శిల్పములు ఆలయములుగలగ్రామములను క్రింద నుదాహరించుచున్నారు.

శాసనములుగల గ్రామములు : గంగాపురము, ఆలవాలపల్లె, ఆమంచ, పానకల్లు, నెర్కొండ, చిలివేరు, బుద్ధసముద్రం, ఇందర్‌కల్లు. రాచూరు, ఉప్పునూతుల, కలువకోట, పెద్దవెట్లు,మాందోపపల్లె(మాంధాతృపురం) వాయినోపపల్లె (వాగిదేవుపల్లె) కప్ప, (గోదల్), కురుమిద్దె, మామిడ్యాల, కందూరు, శాటికొండ, యనమనగండ్ల, భూతపురము. మరికల్ (చిలితలు), పోదూల, మట్టల్ (మట్టళము), ముచ్చింతలు, అమదరూకుల, జట్రాకొండ, గుడిపల్లె, [illegible] ఆకిలేరు.

కృశ్చేవ్‌కు నేపాల్ రాజు ఆహ్వానం

మాస్కో, జూన్ 23

ఇక్కడికి సోవియట్ ప్రభుత్వ ఆహ్వానంపై వచ్చిన నేపాల్ రాజు మహేంద్ర సోవియట్ ప్రధాని క్రుశ్చేవ్ గౌరవార్థం విందు ఇచ్చారు.

మలేరియా నిరోధక కృషిలో భారతదేశం

సాధించినఅభ్యుదయం

న్యూఢిల్లీ, జూన్ 23

జాతీయ మలేరియా నిరోధక కార్యక్రమం క్రింద భారతదేశములో 14 కోట్ల 52 వేల లక్షలమందికి రక్షణ కల్పించబడింది ఈ కార్యక్రమము 1958-54 వ సంవత్సరం నుంచే అమలులో వున్నది. మలేరియాబాగా వ్యాప్తిలో వున్న ప్రాంతాలలో 169.05 మలేరియా నిరోధక దళాలు పనిచేస్తున్నాయి.

1958-54 నుంచి 1957-58 వ సంవత్సరంలోగా మలేరియా నిరోధక కృషికి వ్యయమైన ధనం 8 కోట్ల 16 లక్షల రూపాయలనుంచి 6 కోట్ల 95 లక్షల రూపాయలకు పెరిగింది. 1958-54 వ సంవత్సరంలో భారత ప్రభుత్వం వాటా 4.66 లక్షల రూపాయలు కాగా రాష్ట్రాలవ్యయం 118 69 లక్షలరూపాయలు అమెరికా సాంకేతిక సహకార శాఖ 197.85 లక్షల రూపాయలమేర పెంచింది. 1957 – 58 వ సంవత్సరంలో భారత ప్రభుత్వం 146 76 లక్షల రూపాయలను, రాష్ట్ర ప్రభుత్వాలు 240 93 లక్షల రూపాయలను, అమెరికా సాంకేతిక సహకార శాఖ 307 24 లక్షల రూపాయలమ ఖర్చించాయి. ఇవి గాక ప్రపంచ శిశు సంక్షేమ నిధివారు 15 లక్షల రూపాయల విలువగల డిడిటి నియిచ్చారు.

మలేరియా నిరోధక కార్యక్రమానికి ద్వితీయ పంచవర్ష ప్రణాళికాకాలంలో 20 కోట్ల రూపాయలు, తృతీయ ప్రణాళికాకాలంలో మరొక 25.2 లక్షల రూపాయలు వ్యయమయ్యే వి. మలేరియా నిరోధక కార్యక్రమాన్ని నిర్మూలన కార్యక్రమంగా మార్చినందున ద్వితీయ ప్రణాళికాకాలంలో యీ వ్యయం 56.26 కోట్ల రూపాయలకు పెరుగగలదు. తృతీయ ప్రణాళికాకాలంలో మొదటి మూడు సంవత్సరాలలోనే 11 78 కోట్ల రూపాయలు మాత్రం కాగలదు.

నిరోధక కార్యక్రమంలోనే, నిర్మూలన కార్యక్రమంలో ముఖ్యంగా అవసరమైన డిడిటి మందులు, ప్రయోగశాలల సంక్షేమ నిధి, ప్రపంచారోగ్య సంస్థ, భారతప్రభుత్వం కలిసి 1955లో ఢిల్లీలో ఒక డిడిటి ఫ్యాక్టరీని నెలకొల్పాయి. దీని నిర్మాణానికి 40.33 లక్షల రూపాయలయాయి. ఈ ఫ్యాక్టరీ ఉత్పత్తి సామర్థ్యం సాలీనా 700 టన్నులు. ఈ ఉత్పత్తి సాలీనా 1400 టన్నులకు పెంచవలసినదిగా పెట్టబడింది.

రెండవ డిడిటి ఫ్యాక్టరీ కేరళలోని ఆలువాయిలో నెలకొల్పబడుతున్నది. ఈ ఫ్యాక్టరీ సాలీనా 1600 టన్నుల డిడిటి ని ఉత్పత్తి చేయగలదు. భారత ప్రభుత్వ ధన సహాయంతో యిది నిర్మించబడుతున్నది.

పసిబిడ్డలను చదివించుటకు పాలము

అ ఆ ఇ ఈ

పసిబిడ్డలు చాలా బలహీనులు మరియు పుష్టించిన కారణంచే వారిని కాపాడుట ప్రధానమైన వారిలో బలమును చేకూర్చు కొనుట కి సామర్థ్యములు చాల ఉన్నప్పటికీనూ వారికి శక్తి నిచ్చు ఆహారము అవసరము పౌష్టికము సక్రమంగా సమకూర్చబడా పెరుగుచున్నట్లు వంటి శరీరమునకు "నెస్లేహోల్" అనుమందును వాడించినచో ఎక్కువముగా కడిదృఢముగా నుండి యితరపిల్లలకు సాటివచ్చు కాపాడును.



నెస్లేహోల్

పాపిబిడ్డల ఆరోగ్యమును కాపాడును

నెస్లేహోల్ గ్రైప్ వాటర్

(నీలి రంగు డబ్బాలో)

పిల్లల క్రింది రోగాలతో ఉపయోగ పడును
మలబద్ధకం ● అపచనం ● పాలుపోయడం ● విరోచనాలు ● వంట్లువచ్చుట ● యాత్రతమిత్లె ● పెరుగుట ● నిద్రలో భయపడుట ● కొనవచ్చుట సొల్లుకారుట ● వళలు ● క్రమినాశక

నెస్లేహోల్ బేబీ టూనిక్

(ఎర్ర రంగు డబ్బాలో)

శరీరక దౌర్బల్యం ● బాలక్షయ ● నెమ్మకలు మైబడుట మరియువంకరపొడుపులేక మొనుకలమీద కాపువచ్చుట ● పిల్లలనాయులు ● రొగానివరణా సంపదౌర్బల్యం ● గజ్జి ● బోళ్లనాపులు ● నొప్పి [illegible] ● [illegible] ●

హందర్ దవాఖాన (వరంగల్) జిల్లా

బ్రాంచీలు:-
[1] పత్తర్‌ఘట్టి, [2] ఆబిడ్ సర్కిల్ దగ్గర. [3] డబీర్‌పుర.
[4] వరంగల్. [5] విజయవాడ.

తెలుగు, హిందీ, సంస్కృతం వగైరా ప్రాచ్య భాషలు

పరిశోధనలో అమెరికన్ విశ్వ విద్యాలయం కృషి

పెన్సిల్వేనియా విశ్వవిద్యాలయానికి చెందిన దక్షిణ ఆసియా-పాంతీయ భాషా పరిశోధనశాఖ సందర్శించిన భారతీయులలో చాలామంది అక్కడ తెలుగు, హిందీ, సంస్కృతం, ఉరుదూ బెంగాలీ, తమిళం, మళయాళం, పాలి, ప్రాకృతం బోధిస్తారని తెలుసుకొని ఆశ్చర్యపోతూ ఉంటారు.

ప్రముఖవిద్యావేత్తలు ఆభాషలను ప్రాథమికస్థాయిలోనూ ఉన్నతస్థాయిలోనూ బోధిస్తారు. విద్యార్థులువాటిని పరిగా ఉచ్చరిస్తారో లేదో మొదలైన విషయాలు చూసేటందుకు కొందరు భారతీయులను అక్కడ అసిస్టెంటు ప్రొఫెసర్లుగా నియమించారు.

ఆశాఖలో బోధించే విషయాలకు భాషలుఒకసూచనమాత్రమే, అక్కడ పాఠ్యక్రమంలో భారత దేశ చరిత్ర, ఆర్థికశాస్త్రం, సాంఘికశాస్త్రం, సారస్వతం, పురాతత్వశాస్త్రం మొదలైన విషయాలు కూడా ఉన్నవి.

ఆసియా, మధ్యప్రాచ్య సాంస్కృతిక విద్యాశాఖలు గల అమెరికన్ విద్యాసంస్థలలో పెన్సిల్వేనియా విశ్వవిద్యాలయం ఒకటి. ఆవిద్యాశాఖలు వాటిని నిర్వహిస్తున్న విశ్వ విద్యాలయాల సంఖ్య రోజురోజుకు పెరిగి పోతున్నదని బాగావిశదమవుతున్నది.

దక్షిణ ఆసియా ప్రాంతీయ విషయాల పరిశోధన శాఖలలో భారత దేశంతోపాటు పాకిస్థాన్, అఫ్‌గానిస్థాన్, సింహళం, నేపాల్ దేశాలగురించి కూడా బోధిస్తారు. ప్రస్తుతము ఇరాన్, లెబనాన్, ఇజ్రేల్, యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ మొదలయిన దేశాలమధ్య సమీప ప్రాచ్య సంస్కృతుల పుట్టుక అభివృద్ధులను గురించిన విషయాలను ఆ విశ్వవిద్యాలయానికి చెందిన ప్రాచ్య భాషా విభాగం (ఓరియంటల్ స్టడీస్) లో బోధిస్తారు.

దక్షిణాసియా ప్రాంతీయ పరిశోధన శాఖలో భారతీయకళలను సమగ్రంగా అవగాహన చేసుకొన్న ప్రొఫెసర్ డి. పామర్, భారతీయ మానవ పరిణామ శాస్త్రవేత్త డరోతీ స్పెన్సర్ మొదలయిన ఉద్దండ అధ్యాపకులు ఉన్నారు. వీరితోపాటు సంస్కృతం లోను భారతీయ నాగరకతలోను అధ్యాపక శిరోమణిగా జగద్విఖ్యాతి గాంచిన డా॥ డబ్ల్యు. నార్మన్ బ్రౌన్ కూడా అక్కడపనిచేస్తున్నారు. గత సంవత్సరం జరిగిన ముప్దాసవత్సర విశ్వవిద్యాలయ శతతమవార్షికోత్సవసందర్భంలో ఆయనకు గౌరవ డాక్టరేట్ డిగ్రీ యిచ్చారు.

విశ్వవిద్యాలయంలో తన విధులను గూర్చి ప్రసంగిస్తూ డా॥ బ్రౌన్ ఇలా అన్నారు:

"మావి ముఖ్యంగా పరిశోధనా శాఖలు" ఆయా దేశాల ప్రస్తుతఆర్థిక వ్యవస్థ, నాగరకతలు అర్థంచేసుకోవాలంటే వాటిపూర్వ చరిత్ర, ఆధునిక చరిత్ర తెలుసుకోవటం అవసరం. అంటే పరిశోధన అవసరం. తరగతులలో విద్యార్థుల సంఖ్య అధికంగా ఉండదు. అయినప్పటికీ ప్రతిరాష్ట్రం నుంచీ తరచు ఖండాంతరాల నుంచి విద్యార్థులువచ్చి పరిశోధనలు చేస్తూ ఉంటారు.

"ఖండాంతరాలలో సంబంధబాంధవ్యాలు కలిగిన విదేశాంగశాఖ, ప్రతినిధి సంస్థలు మొదలయిన అమెరికా ప్రభుత్వసంస్థలలోకొందరువిద్యార్థులు ఉద్యోగాలు స్వీకరిస్తారు. ఆయాప్రాంతాలలో పురాతనంగాఉన్న దేశాలు నూతనంగా ఏర్పడిన వివిధ దేశాలతో వారిలో చాలామంది సాంస్కృతిక కార్యక్రమం పరంగా పనిచేయటంలో ఎక్కువశ్రద్ధ చూపిస్తారు. కొందరు దేశాలలో మానవసేవ చేయడానికి వెడతారు. మరికొందరువిద్యావేత్తలుగా తమ విజ్ఞానవిపికల ప్రసరిప చేస్తారు.

ప్రొఫెసర్ బ్రౌన్ తన సంస్కృత విజ్ఞానం గురించి భారతదేశంలో క్రొత్తగా పరిచయమయిన స్నేహితునితో చెప్పారట. వెంటనే ఆయన "సరే బాగానే ఉంది ... మీ జీవనోపాధికి అది యెట్లా ఉపకరిస్తుంది" అని అడిగారట. సంస్కృతం ప్రాచీనకాలంలో ప్రముఖభాషగా విలసిల్లింది. ప్రస్తుత కాలంలో ఉపాధికి అది అంత ఎక్కువగా తోడ్పడక పోవచ్చు. కాని ఆ భాషావిజ్ఞానం,ఆధునికభాషలుసంస్కృతులపై ప్రభావం నేటి అమెరికన్ విద్యా వ్యవస్థకు అత్యంత ముఖ్యమైనది.

"ఆయాదేశాలలో మాట్లాడే ఆధునిక భాషలను సంపన్నం చేయడమే పురాతన భాషల పని. భాషల పుట్టుక విషయమై విద్యావంతులు మూలభాషను పరిశోధించి పురాతన నాగరకతల విజ్ఞానం విస్తృతం చేసేటందుకు ఆభాషలు ఉపకరిస్తవి. పెన్సిల్వేనియా విశ్వవిద్యాలయంలో అంతర్జాతీయ [illegible]గాంచిన మ్యూజియంలో మే[illegible]

అబుల్ కలాం అకాడమీ

బీహార్ గవర్నర్ ప్రారంభోత్సవం

పాట్నా, జూన్ 23

బీహార్ గవర్నర్ డా॥ జాకిర్ హుసేన్ గతరాత్రి యిక్కడ అబుల్ కలాం ఆజాద్ మత సామరస్యానికి అవిరళ కృషి జరిపారన్నారు.

అబుల్ కలాం అకాడమీ గత మార్చి 8నుండే పనిచేస్తున్నది. స్వర్గీయ మౌలానా ఆజాద్ ఆదర్శాలకు ప్రచారం చేయడమే దీని ఆశయం. "ఆల్ కలం" అనే పత్రికను నిర్వహించాలని ఈ అకాడమీ సంకల్పిస్తున్నది.

గవర్నర్ ఆజాద్‌కు జోహార్లు అర్పిస్తూ స్వాతంత్ర్యానంతరమే మన కృషిని ద్విగుణీకృతం చేసి దేశ సౌభాగ్యాన్ని సాధించడంలో అట్టి మహనీయుని అవసరం చాలఉన్నదని అన్నారు.

దేశంలో ఐక్యత మత సామరస్య సాధనకు ఆజాద్ చేసినకృషిని ఆయన అభినందించారు. మౌలానా సలహాలను ఆయన మంత్రివర్గ సహచరులు ఎంతో విలువైనవిగా పరిగణించేవారని డా॥ హుసేన్ అన్నారు.

ఈ ఉత్సాహం జయప్రదం కావాలని కోరుతూ ప్రధాని, ఉపరాష్ట్రపతి ప్రభృతులు సందేశాలను పంపారు.

దేశంలో పారిశ్రామిక అభివృద్ధి

కేంద్ర సలహాసంఘ సమావేశంలో సమీక్ష

న్యూఢిల్లీ, జూన్ 23

పారిశ్రామికాభివృద్ధికి సంబంధించినంతవరకూ దేశంలో ఆర్థిక పరిస్థితిని గురించి కేంద్ర పారిశ్రామిక సలహా సంఘం సమావేశంలో చర్చలు జరుగుతాయి. ఈ సమావేశ. న్యూఢిల్లీలో వచ్చేనెల 21 వతేదీన జరుగుతుంది. కేంద్ర వాణిజ్య పారిశ్రామిక మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి యీ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు.

ఉత్పత్తి వ్యవహారాలను గురించి, సరుకుల ధరవరలను గురించి, ప్రస్తుత విదేశ మారక ద్రవ్యపరిస్థితిని గురించి యీ సమావేశం పరిశీలిస్తుంది. ఇరుపు తుంది.

మోటారు, సిమెంటు, జనపనార, చక్కెర పరిశ్రమల ప్రస్తుత పరిస్థితిని గురించీ, పబ్లిక్ రంగంలోని పరిశ్రమల ప్రగతిని గురించీ, లఘు పారిశ్రామికాభివృద్ధి విషయాలను గురించీ కూడా యీ సంఘం చర్చిస్తుంది.

పరిశ్రమల (అభివృద్ధి, క్రమబద్ధం) చట్టంకింద యీ సంఘం పారిశ్రామికాభివృద్ధి వ్యవహారాల విషయమై భారత ప్రభుత్వానికి తన సలహాలను అందచేస్తుంది.

మంతా పరిశోధనలుచేస్తూ ఇతిహాసంలో ముఖ్యమయిన విషయాల వెన్నిటినో కనిపెట్టాము".

"మధ్య ప్రాచ్యం, దక్షిణాసియా ప్రాంత దేశాలలో మాట్లాడే భాషల గురించి తెలుసుకోవాలన్న కుతూహలము రోజురోజుకూ పెరిగిపోతున్నది. వారుకోరుకున్న ప్రాంతాలలో ఉద్యోగాలుచేయాలన్న అభిలాషగల విద్యార్థులు ఆయా భాషలు నేర్చుకొంటున్నారు. మా శాఖలలో పరిశోధనలు జరుగుతున్న భాషలకు సంబంధించిన దేశాల ప్రభుత్వాలు అమోఘముగా సహకరిస్తున్నవి" అని డాక్టర్ బ్రౌన్ అన్నారు.

సమాజ వికాస మంత్రిత్వ శాఖ వారు సయ్యద్‌పూర్‌లో ఇటీవల "గ్రామీణ ప్రాంతాలలో కళలు"అనే విషయమైన ఒక చర్చాగోష్ఠిని ఏర్పాటు చేశారు. ఇండియాలోని ప్రతి గ్రామంలోను ఒక సాంస్కృతిక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఈ చర్చాగోష్ఠిలో భావించబడింది. ఇట్టి కేంద్రాలు ఏర్పాటు చేసినట్లయితే గ్రామీణులు జానపద నృత్యం, సంగీతం మొదలైన కళలద్వారా తమ సృజనాత్మకశక్తులను వ్యక్తీకరించుకొనడానికి అవకాశ మేర్పడుతుంది. ఇందువల్ల సాంప్రదాయకమైన జానపద కళలను పునరుద్ధరించినట్లుకూడా అవుతుంది. గ్రామసీమలలో మాటుమణిగిఉన్న ప్రతిభావంతులను ప్రోత్సహించి పైకి తేవడానికి అవకాశ మేర్పడుతుంది.

గ్రామీణుల ఆర్థిక స్తోమతకు తగినటువంటి సాంస్కృతిక కార్యక్రమాలను మాత్రమే ఏర్పాటు చేయాలని ఈ గోష్ఠి అంగీకరించింది. ఇందుకు స్థానికంగా లభించే రంగులు, ఇతర సాధన సామగ్రులను స్థానిక కళాకారులను ఉపయోగించుకోవాలని కూడా యీ గోష్ఠి అభిప్రాయపడింది

d Printed and Published by N.NarothamReddy for the Golkonda Publications Ltd at the GolkondaPatrika Press Hyderabad (A.P)

కుటుంబ నియంత్రణ

ఆసుపత్రులన్నీ సలహాయివ్వాలని ఆరోగ్యమంత్రి

న్యూఢిల్లీ, జూన్ 23

"కుటుంబ నియంత్రణ పద్ధతియను గురించిననమాచారం అందరికీ తెలియాలంటే, ప్రతి ఆసుపత్రిలోను, డిస్పెన్సరీలోను, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోను, మాతాశిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రంలోను, అందుకు సంబంధించిన సలహా యిచ్చే వైద్యులు ఉండాలి. అంటే ప్రతివైద్యుడు ఈ రంగములో ఇటీవల కనిపెట్టిన కొత్త విషయాలను, సాధించిన అభివృద్ధిని తెలుసుకున్నవారై ఉండాలి. అందువల్ల విరాళాల పద్ధతి ఆరోగ్య పథకంకింద పనిచేస్తున్న వైద్యులకు కుటుంబ నియంత్రణంలో శిక్షణయివ్వాలని నిశ్చయించబడింది." అని ఆరోగ్య మంత్రిత్వ శాఖ వారు లేడీ హార్డింజ్ వైద్య కళాశాలలో ఏర్పాటు చేసిన కుటుంబ నియంత్రణ శిక్షణ తరగతి ప్రారంభోత్సవసందర్భములో కేంద్ర ఆరోగ్యమంత్రి శ్రీడి. పి. కర్మార్కర్ ప్రసంగిస్తూ అన్నారు. ఈ శిక్షణ తరగతికి ఢిల్లీ పురపాలకసంఘాధ్యక్షురాలు శ్రీమతి అరుణా అసఫాలీ ప్రారంభోత్సవం జరిపారు.

ప్రజల జీవన ప్రమాణం పెరగాలంటే కుటుంబ నియంత్రణాన్ని అవలంబించడం అవసరమనీ, వైద్య సంస్థలు యితర విషయాలతో పాటు కుటుంబనియంత్రణాన్నిగురించికూడా వైద్యవిద్యార్థులకు బోధించాలనిప్రభుత్వం హెచ్చరిక చేసిందనీ ఈ సలహాను అనుసరించి దేశములోని వివిధ వైద్య సంస్థలు కుటుంబ నియంత్రణలో తరగతులమ త్వరలో ప్రారంభించగలవని విశ్వసిస్తున్నాననీ మంత్రి అన్నారు. వైద్య సంస్థలు కుటుంబ నియంత్రణ చికిత్సాలయాలను ప్రారంభిస్తే ఇండియా ప్రభుత్వం బాటికి నూటికి నూరుపాళ్లు ఆర్థికసహాయం చేస్తుందని కూడా ఆయన అన్నారు. బొంబాయి రామనగరాలలో శిక్షణ తరగతులు ఇదివరకే ప్రారంభించారని, కుటుంబ నియంత్రణ సంస్థవారికి సంచారశిక్షణ బృందాన్ని ఏర్పాటు చేసే నిమిత్తము గ్రాంటు మంజూరు చేశారని, ఆయన తెలియజేశారు. "గత సంవత్సరములో 293 మందికి కుటుంబ నియంత్రణంలో శిక్షణ యిచ్చారు. ప్రాంతీయ శిక్షణ కేంద్రాలను కూడా ఏర్పాటు చేయాలని సంకల్పించారు. ప్రభుత్వ కార్యక్రమాలు జయప్రదం కావాలంటే స్వచ్ఛంద సంస్థలు ఇతర ప్రజా సంస్థలు సహకరించడం అవసరమని"అన్నారాయన.

అరుణా అసఫాలీ విజ్ఞప్తి

కుటుంబ నియంత్రణ విధానము చురుకుగా అమలుజరగాలంటేప్రత్యేక వైద్య విజ్ఞానం గల స్త్రీ, పురుషుల అధ్వర్యం క్రింద నిర్వహించబడాలనీ ఆ విధానం యొక్క సాంఘిక, ఆర్థిక, వైజ్ఞానికఅంశాలను అందరూతుచ్ఛంగా తెలుసుకోవాలనీ ఢిల్లీ మునిసిపల్ కార్పొరేషను మేయరు శ్రీమతి అరుణాఅసఫాలీ విరాళపద్ధతి ఆరోగ్య పథకం క్రింద గల వైద్యులశిక్షణ తరగతులను ప్రారంభిస్తూ పేర్కొన్నారు.

వెనుకబడ్డ దేశమయిన భారత దేశములో, అత్యధిక జనాభాగల భారత దేశంలో కుటుంబ నియంత్రణ విధానం అభివృద్ధిప్రణాళికలో ఒక భాగంగా వుండాలని కూడ శ్రీమతి అసఫాలీ చెప్పారు.

...—

యంత్రపు పనిముట్లు ఉత్పత్తి

హిందూస్థాన్ ఫ్యాక్టరీ అమోఘ కృషి

న్యూఢిల్లీ, జూన్ 23

ప్రభుత్వ యాజమాన్యం క్రిందగల హిందూస్థాన్ యంత్రపు పనిముట్ల ఫ్యాక్టరీలో ఉత్పత్తులు యింతకు ముందు సంఖ్యను జాగామించాయనీ, ఉత్పత్తి వ్యయం అమ్మకం ధరలు బాగా తగ్గాయనీ, ఫ్యాక్టరీ నిర్వహణలో కార్మికులకు భాగస్వామ్యం కల్పించబడినదనీ ఆ ఫ్యాక్టరీ యొక్క 1957-58లో సంవత్సరపు వార్షిక నివేదిక తెలుపుతున్నది. 1957-58లో ఈ ఫ్యాక్టరీలో 402 యంత్రాలు ఉత్పత్తి చేయబడినవనీ, అంతకు ముందు సంవత్సరంలో 135 యంత్రాలు ఉత్పత్తి అయినవనీ, ద్వితీయ ప్రణాళికా కాలం తొలి సంవత్సరంలోని ఉత్పత్తి లక్ష్యమైన 181 యంత్రాలతో పోలిస్తే యిప్పుడు ఉత్పత్తి నూటికి 800వంతులు పెరిగినదనీ తెలుస్తున్నది.

హిందూస్థాన్ షిప్‌యార్డ్‌లో సమ్మె విరమణ

విశాఖపట్నం, జూన్ 23

హిందూస్థాన్ షిప్‌యార్డ్‌లో యీ నెల 19 న ప్రారంభమైన సమ్మె అధికారులు కార్మిక ప్రతినిధుల మధ్య ఒప్పందం కుదిరిన ఫలితంగా నిన్న ఉపసంహరించబడింది.

విశాఖపట్నంరేవులో మాత్రము సమ్మెసాగుతూ నేఉంది. పరిస్థితి ప్రశాంతంగానే ఉంది.

ప్రాగాటూల్స్ ఉద్యోగుల పరస్పర సహాయతానిధి

ఈనెల 26వ తేదీన ప్రారంభోత్సవం

హైద్రాబాద్, జూన్ 23

కవాడిగూడాలోని ఫ్యాక్టరీ ఆవరణలో ఈనెల 26వ తేదీన ప్రాగాటూల్స్ కార్పొరేషన్ ఉద్యోగుల పరస్పర సహాయతానిధికి ప్రారంభోత్సవం జరుగుతుంది. ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డికి ఈ సందర్భంలో ప్రాగాటూల్స్ కార్పొరేషన్ ఉద్యోగుల సంఘం తరపున రెండవ పంచవర్ష ప్రణాళిక సహాయార్థమై ఒక చెక్కు బహుకరింప బడుతుంది. ప్రాగాటూల్స్ కార్పొరేషన్ జనరల్ మేనేజర్ ఎ. ఎస్. లాహిరి ఈఫండ్‌కు ప్రారంభోత్సవంచేస్తారు. సంఘ అధ్యక్షులు ఎస్. బి. గిరి కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తారు.

మాస్కోలో భారతీయ యువజన ప్రతినిధివర్గం

మాస్కో, జూన్ 23

సోవియట్ దేశంలో ఇప్పుడు వర్యటిస్తున్న భారతీయ యువజన ప్రతినిధి వర్గం సోవియట్-భారతీయ సాంస్కృతిక సంబంధాల సంఘం కార్యవర్గ సభ్యులయిన విజ్ఞాన శాస్త్రవేత్తలనూ సాంస్కృతిక కార్యకర్తలను కలుసుకొన్నది. ప్రతినిధివర్గ సభ్యులు పైసంఘం కార్యకలాపాలలోనుసోవియట్ దేశ రాజకీయ వ్యవస్థ విషయంలోను విద్యార్థుల జీవిత విధానంలో ఇతర విషయాలలోను ఆసక్తిని చూపాడు.

ప్రతినిధివర్గ నాయకుడు శ్రీరామ కృష్ణబిజాజీ మాట్లాడుతూ సోవియట్ భారత సాంస్కృతిక సంబంధాల సంఘం కార్యాలయాన్ని సందర్శించి తాము మహదానందాన్ని పొందామని అన్నారు. భారతదేశం సోవియటు దేశాలమధ్యమైత్రిని పెంపొందజేయడానికి పాటుపడే ఈసంస్థ కార్యకలాపాలు ప్రశంసార్హమైనవని అన్నారు. భారత - సోవియటు సంస్కృతి సంఘంవలెనేఈసంస్థగూడా ఉభయదేశాల ప్రజలను వన్ని హితంగా తీసుకొనిరావడానికిపాటుపడుతున్నందుకు హర్షించారు.

భారతీయ అతిథులు తమ స్వదేశానికి తిరిగివెళ్ళేలోగా కీవ్ లెనిన్‌గ్రాడ్ తాష్కెంటులను సందర్శిస్తారు.

డాక్ వర్కర్ల డిమాండ్లు

తాము పరిశీలింప నున్నటుల ప్రధాని వివరణ

బొంబాయి, జూన్ 23

ప్రస్తుతం సమ్మె చేస్తున్న డాక్ పని వారలకుసమ్మెనువిరమింపవలసినదిగా తాము సలహా ఇచ్చినటుల ప్రధాని నెహ్రూ ఇక్కడ తెలిపారు. ఈసమ్మె వారి డిమాండ్ల పరిశీలనకు మాత్రమే కాక జాతీయ ఆర్థిక పరిస్థితికి గూడా నష్టాన్ని కలిగిస్తున్నదని ఆ ప్రధాని పడినారు వీరు.

మలానీ నుండి వచ్చిన వెంటనే పాలం విమానాశ్రయంలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ డాక్ వర్కర్లడిమాండ్లను ప్రభుత్వం న్యాయ దృష్టితోవిచారింపగలదన్నారు. ఇందు ప్రభుత్వంగాని రవాణా కమ్యూనికేషన్‌ల మంత్రిగాని లేక డాక్‌వర్కర్ల ఫెడరేషన్‌గాని కీర్తిప్రతిష్ఠలకు ప్రాకులాడవలసినదేమీ లేదని ఈ సమస్య పరిష్కారమే అందరి కోర్కె అని వర్ణించారు.

ప్రధాని తాము డాక్ పనివారల వివాదాన్నిగాని లేక వీరి డిమాండ్లపై చౌదరికమిటిరిపోర్టునుగాని పరిశీలించలేదని అన్నారు.

పాలం విమానాశ్రయంలో నెహ్రూకు కేంద్రమంత్రులుమొరార్జీ దేశాయి లాల్‌బహద్దర్ శాస్త్రి వి. కె. కృష్ణమీనన్ పార్లమెంటు సభ్యులు కేంద్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు స్వాగతం చెప్పారు. నెహ్రూవెంట శ్రీమతి ఇందిరాగాంధి ఆమె ఇద్దరు పిల్లలు దిగారు.

...—

రిక్రూట్‌ల అటకాయించిన సమ్మెదారులపై లాఠీచార్జి

బొంబాయిలో డాక్ పనివారల సమ్మె స్థితి

బొంబాయి, జూన్ 23

నేటి ఉదయం సమ్మె చేస్తున్న డాక్ పనివారి స్థానే క్రొత్తగా రిక్రూట్ చేసుకొనబడిన వారిని తీసుకొని వెళ్ళుచుండగా సమ్మెచేస్తున్న పనివారలు రెడ్‌గేట్ వద్ద వారిని అటకాయించడంతో పోలీసులకు సమ్మె దారులకు ఘర్షణ జరిగినది.

సమ్మెదారులు రిక్రూట్‌లను తీసుకొని వచ్చే ట్రక్‌కు అడ్డంగా పడుకున్నారు. పోలీసులు సమ్మెదారుల చెదరగొట్టడానికి స్వల్పంగా లాఠీచార్జి చేయవలసి వచ్చినది. కొందరికి గాయాలు తగిలాయి.

హరిజనుల గృహవసతి సమస్యా పరిష్కారం

రు. 100 కోట్లు అవసరమని కార్మికమంత్రి శ్రీ సంజీవయ్య వివరణ

తాడేపల్లిగూడెం, జూన్ 23

స్థానిక స్వపరిపాలనా, కార్మిక శాఖామంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య జూన్ 20వ తేదీన ఈ తాలూకాలోని తోకలపల్లి గ్రామంలో హరిజన కాలనీ బాపూజీనగర్‌కు ప్రారంభోత్సవం చేశారు. ఈ కాలనీగేటుకు అల్లూరిసీతారామరాజు పేరుపెట్టారు. తోకలపల్లి గ్రామం కోల్లేరు సరస్సు ప్రాంతంలో ఉంది.

మంత్రి దండు నారాయణరాజు గ్రామాలయంవద్ద బహిరంగసభలో ప్రసంగిస్తూ హరిజనుల సంఖ్య 45,00,000 వరకూ ఉన్నందున వారి గృహవసతి సమస్యా పరిష్కారానికి రు. 100 కోట్లు అవసరమన్నారు అయితే డబ్బే సరిపోదనీ యితర ప్రజలు, సంస్థలు బలపర్చనిదే వారి సమస్యలు పరిష్కారం కావనీ మంత్రి అన్నారు. చాల మంది హరిజనులకు యిండ్ల స్థలాలు యివ్వబడినవనీ, కాని వారిలో పలువురు యిండ్లను నిర్మించుకొనే స్థితిలో లేరనీ మంత్రి అన్నారు. అయితే బాపూజీనగర్‌లో 50 కుటుంబాలకు యిండ్లు ఏర్పడటం హర్షణీయమన్నారు.

సన్మానపత్రం, ప్రజల అభ్యర్థనల్ని ప్రస్తావించి మంత్రులు ప్రజల అవసరాలు, అభిప్రాయాల్ని ప్రభుత్వానికి తెలియజేయడం వరకేనన్నారు. గ్రామాలలో సరియైన నాయకత్వం ఉండాలన్నారు. హరిజనులు విభేదాల్ని విస్మరించి ఐక్యం కావాలన్నారు.

తన నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేసిన శ్రీ చింతలపాటి వరప్రసాద మూర్తిరాజు, ఎం. ఎల్. ఏ. (పెంటపాడు)ను ఆయన అభినందించారు.

అంతకుముందు పశ్చిమ గోదావరి జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ అల్లూరి బాపినీడు, ఎం. ఎల్. ఏ. జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఆ సమయంలో హరిజన నాయకుడు శ్రీ రాయుడు గంగయ్య ఐదు సమష్టి హరిజన వివాహాల్ని జరిపించారు.

శ్రీ మూర్తిరాజు ప్రసంగిస్తూ కొల్లేరు ప్రాంతగ్రామాల ప్రజల అవసరాల్ని ప్రస్తావించారు. ఈ కాలనీలోని ప్రజలు సమానహక్కులు బాధ్యతలతో నివసించగలరనే ఆశాభావాన్ని వెలిబుచ్చారు.

జిల్లాకలక్టర్ శ్రీ కె. ఎస్. ప్రకాశ్ రావు అధ్యక్షత వహించారు.

మంత్రి ఆతరువాత అక్కడి ప్రసూతి, శిశుసంక్షేమ కేంద్రాన్ని సందర్శించారు.

కాలనీ సమష్టి పాకశాలకు శ్రీ ప్రభాకర్జీ ప్రారంభోత్సవం చేశారు.

జిల్లా ఉద్యోగుల సమావేశం

ఇక్కడికి 15 మైళ్ళ దూరంలోగల తోకలపల్లిలో స్టాఫ్ కమిటీ (జిల్లా ఉద్యోగుల) సమావేశం జరిగింది' జిల్లా కలక్టర్ శ్రీ ప్రకాశ్‌రావు అధ్యక్షత వహించారు. ఎన్. ఇ ఎస్. తదితర ప్రజాసంక్షేమ పథకాలు సమీక్షించబడినట్లు తెలుస్తున్నది.

పశ్చిమగోదావరి జిల్లా ప్లానింగ్ కమిటీకూడ, కలక్టర్ అధ్యక్షతలో తోకలపల్లిలో సమావేశమై అత్తిలి-ఈడూరు-అత్తిలి-ఆరవల్లిరోడ్ల నిర్మాణం, కొల్లేరు సరస్సు ప్రాంతగ్రామాలలో రోడ్ల సౌకర్యాల ఆవశ్యకత మున్నగు అంశాలను పరిశీలించినది.

గ్రామాలయం ప్రారంభం

తోకలపల్లి బాపూజీనగర్ కాలనీ వద్ద సర్దార్ దండునారాయణ రాజు గ్రామాలయం (టౌన్ హాలు)కు భారత ప్రభుత్వ కమ్యూనిటీ ప్రాజెక్టులపార్లమెంటరీ కార్యదర్శి శ్రీ వి. యస్. మూర్తి నిన్న ప్రారంభోత్సవం చేశారు. హరిజన రచయితల సమావేశంకూడ ఈ సందర్భంలో ఏర్పాటు చేయబడుతున్నది.

ఆలంపురంలో వెటరినరీ ప్రథమ చికిత్సా కేంద్రానికి జూన్ 19వ తేదీన జిల్లా ప్లానింగు ఆఫీసర్ శ్రీ దామోదరరెడ్డి ప్రారంభోత్సవం చేశారు. బిడిఓ. శ్రీ ప్రహ్లాదరావు (పెంటపాడు) ప్రసంగించారు.

దేశంలోని విదేశీ సంస్థలపై ఆదాయపు పన్ను

ఇక్కడ ఆర్జించిన లాభాల మేరకే వేయ కేంద్రం ఆలోచన

హైద్రాబాద్, జూన్ 23

మనదేశంలోకి విదేశీ పెట్టుబడులు సులభంగా ప్రవహించేందుకు వీలుగా ఇక్కడి విదేశీ సంస్థలపై ద్వి విధమైన పన్ను పడకుండా చేయుటకు భారత ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

కేంద్ర రెవిన్యూ మరియు పౌర వ్యయాల మంత్రి డాక్టరు బి. గోపాలరెడ్డి పత్రికా ప్రతినిధులకు ఈ విషయాన్ని వెల్లడి చేశారు. ఇంతవరకు ఈ విదేశీ సంస్థలు భారతదేశంలోనేగాక విదేశాలలోగూడా ఆర్జించుచున్న లాభాలపై పన్ను వేయబడుచున్నది. ఇప్పుడు ఆ విధంగా గాక ఇవి భారతదేశంలో ఆర్జించే లాభాలపైననే పన్ను వేయబడగలదు. ఈ మేరకు ఆదాయపు పన్ను చట్టంలో సవరణ చేయబడగలదు.

ఇందువల్ల విదేశీ పెట్టుబడులకు భారతదేశంలో తగు ప్రోత్సాహం లభింపగలదని ఆశింప వచ్చని శ్రీ గోపాలరెడ్డిగారు ఆశించారు. పరిశ్రమల విస్తృతీకరణ గూడా సాధ్యం కాగలదన్నారు.

ఇమ్రీనాగీ ఉరితీత నిజంగా విచారకరం

ప్రధాని నెహ్రూ అభిప్రాయ ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 23

"ఇమ్రీనాగీ ఉరితీత వార్త చాల విచారకరమైనది. అంతేకాదు దాని ప్రభావంవల్ల ఏర్పడే ఫలితాలుకూడా విచారకరమైనవే కాగలవు" అని భారతప్రధాని శ్రీ నెహ్రూ నేడు పాలం విమానాశ్రయంలో విలేఖరులతో మాట్లాడుతూ తన అభిప్రాయం వ్యక్తం చేశారు.

ప్రధాని నెహ్రూ నేడు తన విశ్రాంతి మకాం మనాలి నుండి న్యూఢిల్లీకి వచ్చారు.

ఇమ్రీనాగీ తదితరుల ఉరితీతవల్ల శిఖరాగ్ర సమావేశం రద్దవుతుందా అని ఒక విలేఖరి ప్రశ్నించగా ఏది మాత్రం ఎందుకు రద్దు కావాలి అని శ్రీ నెహ్రూ అన్నారు.

లెబనాన్ సమస్యలో బ్రిటన్, అమెరికాలు జోక్యం కలిగించుకోదలుస్తున్నవటకదా అని ఒక విలేఖరి ప్రశ్నించగా తాజా వార్త ప్రకారం అలా జోక్యం కలిగించుకోవని తెలుస్తున్నదనీ అయినా గత రెండు వారాలనుండి తన కీవిషయాలతో అంత సాన్నిహిత్యం లేకపోయినందున తానే మీ చెప్పజాలననీ నెహ్రూ అన్నారు.

బ్రిటిష్ కమ్యూనిస్టు ప్రముఖుని విచారం

లండన్, జూన్ 23: బ్రిటిష్‌కమ్యూనిస్టుపార్టీ ప్రముఖుడూ తొమ్మిది కార్మిక సంఘాల నాయకుడూ అగు ఆర్థర్ హార్నర్ ఇమ్రీనాగీ ఉరితీతవార్తపై తాను నిశ్చేష్టుడనయ్యానని డెయిలీఎక్స్‌ప్రెస్ విలేఖరితో ఇంటర్వ్యూలో తెలిపాడు. నాగీ ఉరితీత అనవసరంగా జరిగిన తప్పుడుచర్యఅంటూ హార్నర్ దీనికి రష్యన్లు కారకులో హంగేరియన్లు కారకులో తనకు తెలియదుగాని ఏమైనా వారిని జన్మజైదులో ఉంచవచ్చుగాని చంపడం అనవసరం అన్నాడు.

నేడు 6-00, 9-30 గం॥
పద్మిని పిక్చర్స్ వారి
'బడిపంతులు'
(స్కూల్ మాస్టరు)

ప్రభాత్
హైద్రాబాదు
ఫోన్: 4543,
అలంకార్
సికింద్రాబాదు
ఫోన్: 6230.
చిత్రా డిస్ట్రిబ్యూటర్స్
విడుదల.
(BAHAR)

నేటిరాత్రి నేటిరాత్రి
శ్రీ శక్తి ఫిలిమ్స్ సమర్పించు
* హౌరాబ్రిడ్జి
నటవర్గము:- అశోక్‌కుమార్ - మధుబాల- కె. ఎన్. సింగ్-
సుందర్ కమ్మో, మదన్‌పురి, క్రిష్ణకాంత్.
నిర్మాత-దర్శకుడు :- శక్తిసామంత్.
సంగీతం :- ఓ. పి. నయ్యర్.
ప్యారడైజ్ రాయల్
సికింద్రాబాద్. హైద్రాబాద్.
(Trupix) జగన్ పిక్చర్స్ రిలీజ్.

కావలె
ఈ క్రింది స్థలములలో గోలకొండ పత్రికను అమ్ముటకు నమ్మకమైన ఏజెంట్లు కావలెను. పోస్టు ద్వారా గాని రైలు ద్వారా గాని R. T. D. బస్సు ద్వారా గాని పార్సిళ్లు పంపుటకు యేర్పాటుచేయబడును. కోరువారు ఏజెన్సీ నియమములకొరకు వెంటనే వ్రాయగలరు.

1. పర్గి. 2. కొడంగల్. 3. ఇబ్రాహింపటమ్.
4. సదాశివపేట. 5. జోగిపేట. 6. జహీరాబాద్
7. నేలకొండపల్లి. 8. కోదాడ్. 9. హుజూర్‌నగరు.
10. మిర్యాలగూడ. 11. వైరా. 12. మధిర.
13. డోర్నకల్. 14. మహబూబాబాద్. 15. ఘనపురం.
16. పర్కాల్. 17. హుజూరాబాద్. 18. మానకొండూర్.
19. దేవరకదిర. 20. నారాయణపేట. 21. మఖ్తల్.
22. బోధన్. 23. సిర్పూర్ కాగజ్‌నగర్. 24. నాగర్‌కర్నూల్.
25. అచ్చంపేట. 26. గద్వాల్. 27. కర్నూల్.
28. ఖాన్‌వాడ. 29. ఆర్‌మూర్. 30. జెల్లంపల్లి.
31. మెట్‌పల్లి. 32. మోర్‌తాడ్. 33. వేములవాడ.
34. సిర్‌సిల్లా. 35. పెద్దపల్లి.
గో. ప. మే.

27.6-1958 (